జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ బుధవారం 12 ఆగస్టు 2026 సంపుటి : 16 సంచిక : 191 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## నిలిచి పోయిన నిర్మాణ పనులు

బిల్లుల చెల్లింపులో జాప్యం

ఇబ్బందుల్లో సింగీతం గ్రామ రైతులు

గ్రామశివారులోని వాగు అవతల సాగుభూములు

వానొస్తే తెప్పపైనే ప్రయాణం..

పట్టించుకోని యంత్రాంగం

నిజాంసాగర్, ఆగస్టు 11: మహ్మద్‌నగర్ మండలంలోని సింగీతం గ్రామశివారులో వాగుపై వంతెన నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. బిల్లుల చెల్లింపులో అంతులేని జాప్యం నెలకొనడంతో మూడేండ్లుగా పనులు ముందుకు సాగడంలేదు. రూ.4.8 కోట్లతో మంజూరైన హైలెవల్ వంతెన నిర్మాణ పనులు పిల్లర్ల దశలోనే నిలిచిపోవడంతో సింగీతం రైతులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో వాగు దాటలేక సాగు పనులు, రాకపోకలు స్తంభిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిలిచిపోయిన పనులు వెంటనే పూర్తిచేయాలని కోరుతున్నారు. మహ్మద్‌నగర్ మండలంలోని సింగీతం గ్రామ శివారులో వాగుపైన హైలెవల్ వంతెన నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం 2023లో రూ.4.8 కోట్లు మంజూరు చేసింది. పనులు వెంటనే ప్రారంభించి, పిల్లర్ల నిర్మాణంతోపాటు వాగుకు దిమ్మెల నిర్మాణాలు పూర్తిచేశారు. కానీ పనులకు సంబంధించిన బిల్లుల మంజూరులో జాప్యం నెలకొనడంతో కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే నిలిపివేశాడు.

**రైతన్నలకు తప్పని ఇబ్బందులు**

వాగు దాటి అవతల ఒడ్డున నర్సాపూరం, రాఘవపల్లి, రంగాపురం శివారుల్లో 800 ఎకరాల సాగు భూములు ఉన్నాయి. ప్రతి ఏటా వర్షాకాలం వచ్చిందంటే చాలు వాగు దాటి వెళ్లడం, వరద ప్రవాహంలో చిక్కుకోవడం, ప్రాణాలను ఫణంగా పెట్టి పంటలను సాగు చేసే పరిస్థితి నెలకొన్నది. వాగుపై వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరై, మూడేండ్ల క్రితం ప్రారంభించిన పనులు ఇంతవరకూ పూర్తికాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం వాగులో నీటి ప్రవాహం ఉండడంతో తెప్పలపై తాడు సాయంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వాగు దాటే పరిస్థితి నెలకొన్నది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు వంతెన నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అదనంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి



మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఎమ్మెల్యే మదన్మోహన్ రావు

**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 11(ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డి నియోజకవర్గానికి అదనంగా 2,000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అర్హత కలిగిన అనేక మంది పేద, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో,అదనంగా 2,000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి కోరారు.నియోజకవర్గంలో ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన అనేక కుటుంబాలు సొంత ఇల్లు లేక ఇబ్బందులు - మిగతా5లో

## రైలులో ఎండు గంజాయి పట్టివేత

ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ శ్రీధర్

కామారెడ్డి మధ్య నిషేధ అధికారి ముకంద రెడ్డి



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 11 (ప్రజా జ్యోతి)**

ఉమ్మడి నిజమాబాద్ జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ శ్రీధర్ మరియు కామారెడ్డి జిల్లా మధ్య నిషేద అధికారి ముకందరెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది. జిల్లా టాస్క్ పోర్స్ సిబ్బంది, రైల్వే పోపోలిస్ సహకారంతో నాగవల్లి ఎక్స్ ప్రెస్లో తనిఖలు నిర్వహించినారు. స్థంబంత పూర్ నుండి నాందేడ్ వెళ్ళు నాగవల్ల ఎక్స్‌ప్రెస్ నమ్మదగిన సమాచారం మేరకు సంయుక్తంగా ఈ దాడులు - మిగతా5లో

## గ్రామాల సమగ్ర అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక

గ్రామ పంచాయతీ సమగ్ర ప్రణాళిక, జీపీడీపీ, ఘన వ్యర్థాల నిర్వహణ, ఇందిరమ్మ ఇళ్లు, జలసిరి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్..!




**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 11 (ప్రజా జ్యోతి)**

గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి గ్రామ పంచాయతీల స్థాయిలో అవసరాలను గుర్తించి, ప్రాధాన్యతా క్రమంలో పనులను చేపట్టేందుకు సమగ్ర ప్రణాళికలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ సమగ్ర ప్రణాళిక, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు--2026, ఇందిరమ్మ ఇళ్లు, జలసిరి కార్యక్రమాల అమలుపై అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ సమగ్ర ప్రణాళిక:ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, వీధి దీపాలు, డ్రైనేజీ, పచ్చదనం, విద్య, ఆరోగ్యం తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి గ్రామ అవసరాలకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. గ్రామస్థుల భాగస్వామ్యంతో అవసరాలను గుర్తించి, అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక:గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో ప్రజల అవసరాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, చేపట్టే ప్రతి అభివృద్ధి పనికి స్పష్టమైన లక్ష్యం, ప్రాధాన్యత, కాలపరిమితి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వివిధ శాఖల పథకాలను సమన్వయం చేసి గ్రామాల అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు--2026:గ్రామాల్లో తడి, పొడి చెత్తను ఇంటి స్థాయిలోనే వేరు చేసి సేకరించే విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశుధ్య సిబ్బందికి అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ, చెత్తను - మిగతా5లో

# ఆకాశాన్నింటిన 'హర్ ఘర్ తిరంగా'యాత్ర





**బాల్కొండ,( ప్రజా జ్యోతి) ఆగస్టు 11** బాల్కొండ మండల కేంద్రంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న "హర్ ఘర్ తిరంగా అభియాన్--2026" సన్నాహక యాత్ర మంగళ వారం రోజున జోర్దార్ గ కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని బాల్కొండ మండల బి. జె. పీ నాయకత్వంలోనిర్వహించారు.'హర్ ఘర్ తిరంగా యాత్రలో జిల్లా పరిషద్, శంబావి,వెంకటేశ్వరా,మదర్ థెరిసా,జ్యోతి రావు పూలె, పలు పాఠశాలల జాతీయ జెండాలు పట్టుకొని పలు వీధుల్లో దేశ భక్తి నినాదాలు చేస్తూ ఊరేగించారు. అనంతరం జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలో మైదానంలో జరిగిన సమావేశంలో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ "నేషన్ ఫస్ట్, పర్సన్ లాస్ట్" అనే నినాదంతో మొత్తం భారతదేశ ప్రజలను జాగృత పరిచే నినాదంతో 'హర్ ఘర్ తిరంగా' నినాదాన్ని ఎత్తుకున్న గొప్ప నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు నిర్వహించా మని మల్లికార్జున్ రెడ్డి వివరించారు.ఆగస్టు 10 నుంచి 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి ప్రతి గుండెల్లో దేశభక్తిని చాటలని బాల్కొండ మండల బి. జె. పీ నాయకులు ముప్కాల్ మాజీ సర్పంచ్ ముస్కు భూమేష్ విద్యార్థుల్ని కోరారు.అనంతరం జిల్లా బి. జె. పీ నాయకులు,మాజీ ఏం. పీ. పీ లావణ్య లింగాగౌడ్ హాజరై, హర్ ఘర్ తిరంగా అభియాన్ ప్రాముఖ్యతను వివరించారు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి, దేశభక్తి మరియు జాతీయ ఐక్యతను చాటాలని లింగా గౌడ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా షాబాద్ మండలంలో హర్ ఘర్ తిరంగా యాత్రను విజయ వంతంగా నిర్వహించి నందుకు

బాల్కొండ బి. జె. పీ. అధ్యక్షులు అంబటి నవీన్ మాట్లాడుతూ అన్ని పాఠశాలల విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోబీ.జే.పీ. బాల్కొడ మండల ప్రధానకార్యదర్శులు సాయికిరణ్,నక్కల గణేష్, బి.జె.పి,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తోట చిన్నయ్య, బీ.జే.వై.ఎం,కిసాన్ మోర్చా, ఓ.బీ.సీ మోర్చా మండల అధ్యక్షులు సాయికార్తీక్, ఆరెపల్లి నర్సయ్య,కల్లెం సుధాకర్,మండల ఉపాధ్యక్షులు బూసం సత్యనారాయణ,కాలరవి, కార్యదర్శులు కద్దల్ రాజేశ్వర్, ఐరా ప్రవీణ్,భూమేష్, నాయకులు సుంకం శ్రీనివాస్, బి. ఆర్. నర్సింగ్ రావు, ఆరెపల్లి రవిందర్, తోట నవీన్, నాగరాజు,తోట నాగేష్, తోపారం అశోక్, ఉట్నూర్ రాంకిషన్, కన్న రెడ్డి,దుద్దేల దేవేందర్, జక్కం శ్రీకాంత్, దికొండ రాజు, చెల్మెల రమేష్, సోన్న పోశెట్టి,నానం నరేష్, కాల బాబు,అడ్వాళా గంగాధర్,మద్దుల రమేష్, అగ్గు శ్రీనివాస్ బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాల మధ్య బోనాలు సంబరాలు

**ఆకట్టుకున్న విద్యార్థినీల నృత్యాలు**






**బాల్కొండ, (ప్రజా జ్యోతి) ఆగస్టు 11** బాల్కొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో బోనాలు సంబరాలు ఘనంగా నిర్వహించారు.ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పండగ బోనాలు, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనమని కొనియాడారు. విద్యార్థులకు బోనాల సంస్కృతి, విశిష్టతను తెలియజేయుటకు ఈ బోనాలు సంబరాలు నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల నుండి మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయానికి ర్యాలీగా ఆనందోత్సాహాలతో నృత్యాలు, పాటలతో విధుల గుండా ప్రదర్శనని నిర్వహించారు.బాల్కొండ గ్రామపంచాయతీ సర్పంచ్ గాండ్ల రాజేష్ విద్యార్థుల ప్రదర్శనను చూసి విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభని కొనియాడారు. ఇలాంటి ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షులు వేల్పూర్ శ్రీనివాస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ప్రశాంత్, ఆదర్శ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ గణేష్, మరియు ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# యూనిఫాం కుట్టుపనుల్లో నాణ్యత ప్రాధాన్యం డి ఆర్ డి ఓ దామోదర్ రెడ్డి



**గాంధారి, ఆగస్టు 11 (ప్రజాజ్యోతి )** గాంధారి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతున్న విద్యార్థుల యూనిఫాం స్టిచ్చింగ్ సెంటర్లను డీఆర్డీఓ దామోదర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. యూనిఫాంల కుట్టుపనుల నాణ్యత, తయారీ విధానాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు.విద్యార్థులకు అందించే యూనిఫాంలు నాణ్యంగా, కొలతలకు అనుగుణంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా షర్టులకు జేబులు, కాలర్లు, ఇతర కుట్టుపనులు నీట్‌గా, నాణ్యతతో చేయాలని తెలిపారు. కుట్టుపనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా నిర్ణీత సమయంలో యూనిఫాంలను సిద్ధం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, ఏపీఎం లక్ష్మీనారాయణ, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ టీజీఆర్ఎస్ బాలికల కళాశాల ప్రిన్సిపాల్‌కు అదనపు బాధ్యతలు.

**ఇంచార్జ్ అకాడమిక్ గైడెన్స్ అధికారిగా ఎన్.గంగాశంకర్.**



**ఎడపల్లి, ఆగస్ట్ 11(ప్రజాజ్యోతి):** టీజీఆర్ఈఐ సొసైటీ పరిధిలోని విద్యా సంస్థల్లో పరిపాలనా ఏర్పాట్లలో భాగంగా నిజామాబాద్ జిల్లా బోధన్‌లోని టీజీఆర్ఎస్ అండ్ జూనియర్ కాలేజ్ (బాలికల) ప్రిన్సిపాల్ ఎన్.గంగాశంకర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు టీజీఆర్ఈఐ సొసైటీ కార్యదర్శి డాక్టర్ జి.ఉషారాణి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వికారాబాద్‌లోని టీజీఆర్ఎస్ అండ్ జూనియర్ కాలేజ్ (బాలికలు)లో అకడమిక్ గైడెన్స్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న పి.వేణుగోపాల్‌రెడ్డికి గతంలో ఆ బాధ్యతలు అప్పగించారు. అనంతరం ఆయన బోరబండలోని టీజీఆర్ఎస్ అండ్ జూనియర్ కాలేజ్ (బాలుర)లో రీజినల్ డిప్యూటీ సెక్రటరీగా పూర్తి అదనపు బాధ్యతలు (ఎఫ్ఏసీ) నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో పరిపాలనా అవసరాల దృష్ట్యా పి.వేణుగోపాల్‌రెడ్డి స్థానంలో బోధన్ టీజీఆర్ఎస్ అండ్ జూనియర్ కాలేజ్ (బాలికలు) సీనియర్ ప్రిన్సిపాల్ ఎన్.గంగాశంకర్‌ను అకడమిక్ గైడెన్స్ ఆఫీసర్‌గా ఇన్‌చార్జిగా నియమించారు. ఆయన తన సాధారణ ప్రిన్సిపాల్ విధులతో పాటు ఈ అదనపు బాధ్యతలను నిర్వహించనున్నారు. తన పరిధిలోని అన్ని పాఠశాలల రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తూ, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగే వరకు బాధ్యతలను నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వెంటనే బాధ్యతలు స్వీకరించి, అనుసరణ నివేదిక సమర్పించాలని టీజీఆర్ఈఐ సొసైటీ కార్యదర్శి ఆదేశించారు.

# ఎడపల్లిలో ఘనంగా తిరంగా జెండా ర్యాలీ





**ఎడపల్లి, ఆగస్టు 11(ప్రజాజ్యోతి):** దేశభక్తి నినాదాలతో ఎడపల్లి మండల కేంద్రం మార్మోగింది. భారత ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకుల పిలుపు మేరకు మంగళవారం ఎడపల్లిలో తిరంగా అభియాన్‌లో భాగంగా భారీ జాతీయ జెండా ర్యాలీ నిర్వహించారు. స్థానిక సర్పంచ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, తిరంగా అభియాన్ జిల్లా కన్వీనర్ కందగట్ల రాంచందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలోని ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద ప్రారంభమైన ర్యాలీ మంగల్పాడ్ చౌరస్తా వరకు సాగింది. అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా జాతీయ జెండాలను చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 'భారత్ మాతాకీ జై' అంటూ నినాదాలు చేస్తూ దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బోధన్ నియోజకవర్గ ఇన్‌చార్జి వడ్డి మోహన్‌రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి కూరెళ్ల శ్రీధర్, జిల్లా నాయకులు మల్లెపూల శ్రీనివాస్, యువ మోర్చా అధ్యక్షుడు మోస్రా సాయి కుమార్, వార్డు సభ్యులు దండి శంకర్, విఠల్, అరుణ్, మండల ప్రధాన కార్యదర్శి సాయి వేణు, బూత్ అధ్యక్షులు కంజరి ప్రదీప్ కుమార్, కట్కాం సుధాకర్, చింతల శేఖర్, మీసాల రాఘవేందర్, ఒడ్డపల్లి శ్రీను, శ్రీధర్, శక్తి కేంద్ర ఇన్‌చార్జిలు, సీనియర్ నాయకులు కేసరి శంకర్ గౌడ్, వెంకటేష్, గెంటే నిశాంత్, ద్యాకం సాయిరెడ్డి, కట్కాం శంకర్, పెరుగు రాజు, అనిరుద్ గౌడ్, మార సాయి, కంజరి అభినవ్, చైతన్, నరేందర్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ కిసాన్ మోర్చా ముప్కాల్ మండల అధ్యక్షుడిగా కె.ఎం.రెడ్డి నియామకం.



**ముప్కాల్, ( ప్రజాజోతి ) ఆగస్టు 11** బీజేపీ కిసాన్ మోర్చా ముప్కాల్ మండల అధ్యక్షులుగాలి నాగంపేట్ గ్రామానికి చెందిన కె.ఎం.రెడ్డి ఎన్నికయ్యారు.పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు ఆయనకు నియామక పత్రాన్ని బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి రైతుల సమస్యల పరిష్కారానికి, కేంద్ర ప్రభుత్వ పథకాలను గడప గడపకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన కె.ఎం.రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# దుబ్బతాండలో ఘనంగా తీజ్ పండగ.





**ఎడపల్లి, ఆగస్ట్ 11(ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం దుబ్బతాండ గ్రామంలో బంజారా సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే తీజ్ పండగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. బంజారా మహిళలు, యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీజ్ సందర్భంగా పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఆనందోత్సాహాలతో వేడుకల్లో పాల్గొన్నారు. బంజారా సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను ప్రతిబింబించేలా తీజ్ వేడుకలను నిర్వహించారు. పండుగ సందర్భంగా గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తీజ్ మొక్కలను పూజించి, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు, యువత సైతం వేడుకల్లో పాల్గొని సంప్రదాయ నృత్యాలతో అలరించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ బంజారా సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది తీజ్ పండగను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వేడుకల్లో గ్రామస్థులు, బంజారా సంఘం నాయకులు, మహిళలు, యువత పాల్గొన్నారు.

# ముధోలి పీఏసీఎస్‌కు నూతన కార్యవర్గం

**రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తాం - నూతన చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి**



**గాంధారి, ఆగస్టు 11 (ప్రజాజ్యోతి )** ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు ఆదేశాల మేరకు ముధోల్లి పీఏసీఎస్‌కు నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్‌గా దాసరి శ్రీకాంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించగా, డైరెక్టర్లుగా గుండెల ప్రవీణ్‌గౌడ్, కమ్మరి సంగమేష్, కుంటోల్ల లక్ష్మవ్వ, మదర్ కాశిం, ఎడ్ల బాలవ్వ, దొంతుల బోయిన బాలరాజ్, మొహమ్మద్ శాబుద్దీన్, మోగుల సాయిరాం, బాల్గురి సుధాకర్, కేతావత్ దేవిసింగ్, సాయినేని లక్ష్మీబాయి, బ్యాగారి కాశీరం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్ దాసరి శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి పీఏసీఎస్ బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా నూతన కార్యవర్గ సభ్యులందరితో సమన్వయంతో పనిచేస్తామని అన్నారు. సహకార సంఘం అభివృద్ధితో పాటు రైతులకు అవసరమైన సేవలను మరింత మెరుగ్గా అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బండారి పరమేష్, డీసీవో రామ్మోహన్, క్లస్టర్ ఆఫీసర్ నరసింహులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పీఏసీఎస్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# మేరు సంఘం అభివృద్ధికి నూతన కమిటీ ఏర్పాటు..

**ప్రజా జ్యోతి బోధన్, ఆగస్టు 11:..** బోధన్ పట్టణంలో శ్రీ సంత్ నామ్ దేవ్ మహారాజ్ ఆశీస్సులతో 1987లో స్థాపించబడిన మేరు సంఘానికి మంగళవారం సంఘభవనములో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. సంఘం అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు నూతన కమిటీ సభ్యులు కృషి చేయనున్నట్లు తెలిపారు.సంఘం అధ్యక్షులుగా రాజులదేవి పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా రుద్రంగి కేశవులు, కోశాధికారిగా బుర్రేవార్ ప్రవీణ్ కుమార్ ఎంపికయ్యారు.ఉపాధ్యక్షులుగా దాసత్వార్ సాయిబాబా, డికొండ విజయలక్ష్మి, ముఖ్య సలహాదారులుగా రేవంతవార్ వెంకటేశం, పెండ్యాల నరేందర్, రేవంతవార్ సురేష్ వ్యవహరించనున్నారు. కార్యవర్గ సభ్యులుగా దరవస్తు హనుమాండ్లు, జెల్ల శ్రీనివాస్, జెల్ల జీవన్, డికొండ శేఖర్, జెల్ల రవి, రాజులదేవి చంద్ర శేఖర్, రెంగుంటవార్ రవి కుమార్, బొమ్మిదేని శ్రీనివాస్, వెన్ను సంతోష్, రాపర్తి సతీష్ ఎంపికయ్యారు.సంఘం ఆధ్వర్యంలో సభ్యుల ఐక్యతను పెంపొందిస్తూ, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు మేరు సంఘం అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

## బోధన్ బురుడ్గల్లిలో వైభవంగా బోనాల పండుగ



**ప్రజా జ్యోతి.. బోధన్ ఆగష్టు 11:** బోధన్ పట్టణంలోని బురుడ్గల్లిలో మహేంద్ర మేదరి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆషాడ మాసం ఆఖరిరోజు పురస్కరించుకొని బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, బాజా భజంత్రీల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ,రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, రైతులు పాడి పంటలతో వృద్ధి చెందాలని ,కాలనీ ,పట్టణ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని,రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. కాలనీ మహిళలు ,చిన్నారులు సాంప్రదాయ వస్త్రధారణలో పసుపు కుంకుమ ,పువ్వులు ,వేపకొమ్మలతో ప్రత్యేకంగా అలంకరించిన బోనాలు ఎత్తుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి బురుడ్గల్లి నుండి బయలుదేరి ముందుగ పాన్గల్లిలోని శ్రీ పెద్ద పోచమ్మ ఆలయంలో భక్తి శ్రద్ధలతో నైవేద్యాలు ,బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు .అనంతరం అక్కడినుండి షర్బతికెనాల్ ఏరియాలో గల శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయం వరకు చేరుకొని ఆలయంలోని అమ్మవార్లకు నైవేద్యాలు ,బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అత్యంత వైభవంగ భక్తి పారవశ్యములో పూజా కార్యక్రమాలు,బోనాల ఉత్సవాలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో మల్లారం ప్రకాష్ ,సాయిలు ,శంకర్ ,గంగాధర్ ,శ్రీనివాస్ ,సందీప్ ,శివకుమార్ ,శైలేష్ ,శ్రీకాంత్ ,మల్లారం పరివారం ,భక్తులు ,మహిళలు ,బాల బాలికలు ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## ఆషాఢ మాసంలో ఉత్సాహంగా గోరింటాకు, వన భోజనం..





**ప్రజా జ్యోతి.బోధన్ ఆగస్టు 11:** బోధన్ మండలం నాగన్ పల్లి గ్రామంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ప్రతియేటా ఆనవాయితీగా జరుపుకునే గోరింటాకు, వన భోజన కార్యక్రమాలను మంగళవారం ఉత్సాహభరితంగా ,ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయబద్ధంగా గోరింటాకు పెట్టుకుని ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం సభ్యులందరికీ వన భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కార్పొరేట్ అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రెసిడెంట్ విశ్వనాథం శ్రీనివాస్, ఇంటర్నేషనల్ మల్టీపుల్ డైరెక్టర్ గట్టు రాణి, ఎ103 గా డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ బొంపల్లి రాజు, రీజినల్ చైర్మన్ ఎక్కలి రామకృష్ణ, జోన్ చైర్మన్ బిళ్లకంటి అనిల్, వావిలాల రాజకిషన్ ,వాసవి క్లబ్ అధ్యక్షుడు కిరణ్, కార్యదర్శి సాయికుసులు, కోశాధికారి రాజు, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు స్వప్న, కార్యదర్శి రజిత, కోశాధికారి స్వప్నతో పాటు వాసవి, వనిత క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు

-- మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్



**ఎల్లారెడ్డి, ఆగస్టు 11(ప్రజా జ్యోతి)** ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి పట్టణంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 1, 7 మరియు 12వ వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. పేదల సొంతింటి కలను నెరవేర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఎంపికైన లబ్ధిదారుల స్థలాల్లో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, వైస్ చైర్మన్ మత్తమాల భాగ్యవతి, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ లబ్ధిదారులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పద్మ శ్రీకాంత్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్ మోహన్ సూచనలతో పూరి గుడిసెల్లో నివసిస్తున్న అత్యంత నిరుపేద కుటుంబాలకు ఇళ్లు నిర్మించే పనులను వేగవంతం చేస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధిదారులు నాణ్యతతో, త్వరగా ఇళ్లు పూర్తి చేసుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేదలకు భద్రతతో కూడిన సొంత గృహాలు లభించడంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన పేర్కొన్నారు. నిర్మాణ పనులు సకాలంలో పూర్తయ్యేలా మున్సిపల్ అధికారులు అవసరమైన సహకారం అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తిరుపతి, రఫీక్, విద్యాసాగర్, గఫార్, సిద్ధి శ్రీధర్, చంద్రయ్య, శంకర్, దశరథ్, లక్ష్మీ శివానంద్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు స్థానికులు పాల్గొన్నారు.

# రాణాకలాన్‌లో వైభవంగా ముగిసిన ఊర పండుగ









**ఎడపల్లి, ఆగస్ట్ 11(ప్రజాజ్యోతి):** ఎడపల్లి మండలంలోని రాణాకలాన్ గ్రామంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన ఊర పండుగ వేడుకలు మంగళవారం ఘనంగా ముగిశాయి. గ్రామ సర్పంచ్ గెంటే అలేఖ్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, పెద్దల సహకారంతో సంప్రదాయబద్ధంగా పండుగను నిర్వహించారు. పండుగలో భాగంగా మొదటి రోజు గ్రామ ప్రజలు ముడుపులు వేశారు. రెండో రోజు ఆరు ఎత్తే కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడో రోజు గ్రామ దేవతలను ప్రత్యేకంగా అలంకరించి ఊరేగింపుగా తీసుకెళ్లారు. సారగామ, ఊరడమ్మ, ఆరేళ్ల మైసమ్మ దేవతల వద్ద పోతరాజుల సందడితో ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ఘనంగా జరిపారు. నాలుగో రోజు మహాలక్ష్మి పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఐదో రోజు మైసమ్మ పండుగతో ఉత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా మహాలక్ష్మి మందిరం వద్ద గ్రామ ప్రజలందరికీ అన్నదానం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని పూజలు, ఉత్సవాల్లో భాగస్వా ములయ్యారు. గ్రామ ప్రజల ఐక్యత, సహకారంతో ఐదు రోజుల పాటు జరిగిన ఊర పండుగ విజయవంతంగా ముగియడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పండుగ విజయవంతానికి సహకరించిన గ్రామ ప్రజలకు సర్పంచ్ గెంటే అలేఖ్య శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# గర్భిణిని కాపాడిన యశోద వైద్యులు

**కామారెడ్డి టౌన్ ఆగస్టు 11 (ప్రజా జ్యోతి)** అరుదైన, ప్రాణాంతక రక్త సంబంధిత వ్యాధి థ్రాంబోటిక్ థ్రాంబోసైటోపెనిక్ పర్పురా (టీటీపీ) తో బాధపడుతున్న నిజామాబాద్‌కు చెందిన యువ గర్భిణికి హైదరాబాద్ సోమాజిగూడలోని యశోద ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా చికిత్స అందించి ప్రాణాలు కాపాడారు. క్లిష్ట పరిస్థితిలో ఆసుపత్రిలో చేరిన గర్భిణిని హెమటాలజీ వైద్య బృందం వెంటనే పరీక్షించి వ్యాధిని నిర్ధారించింది. అనంతరం చికిత్సా ప్లాస్మా మార్పిడి (ప్లాస్మాఫెరెసిస్) తో పాటు స్టెరాయిడ్ చికిత్సను ప్రారంభించారు. ఈ చికిత్సకు రోగి అద్భుతంగా స్పందించడంతో ప్లేట్లెట్ల సంఖ్య వేగంగా మెరుగుపడి ఆరోగ్యం స్థిరపడింది. ప్రస్తుతం గర్భం సురక్షితంగా కొనసాగుతోందని, తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. హెమటాలజీ, గైనకాలజీ వైద్య బృందాల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది. యశోద ఆసుపత్రి సోమాజిగూడ కన్సల్టెంట్ క్లినికల్ హెమటాలజిస్ట్, కామారెడ్డి జిల్లా కేంద్రంలోని యశోద విజిట్ సెంటర్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ వైద్య నిపుణుడు డాక్టర్ జి. విక్రమ్ కుమార్ మాట్లాడుతూ.. టీటీపీ చాలా అరుదైనప్పటికీ ప్రాణాంతక వైద్య అత్యవసర పరిస్థితి అని తెలిపారు. చికిత్స ఆలస్యం అయితే పరిస్థితి వేగంగా విషమించే అవకాశం ఉంటుందని, ముఖ్యంగా



గర్భధారణ సమయంలో తల్లి, బిడ్డను కాపాడేందుకు వ్యాధిని త్వరగా గుర్తించి వెంటనే ప్లాస్మా మార్పిడి చికిత్స ప్రారంభించడం కీలకమన్నారు. ఈ కేసు సకాలంలో నిపుణుల జోక్యం, వివిధ వైద్య విభాగాల సమన్వయంతో కూడిన చికిత్స ప్రాముఖ్యతను తెలియజేస్తుందన్నారు.

**టీటీపీ అంటే ఏమిటి....?**

టీటీపీ అనేది శరీరంలోని చిన్న రక్తనాళాల్లో సూక్ష్మ రక్తం గడ్డలు ఏర్పడే అరుదైన రక్త వ్యాధి. దీనివల్ల ప్లేట్లెట్లు తీవ్రంగా తగ్గడంతో పాటు ఎర్ర రక్త కణాలు దెబ్బతినే అవకాశం ఉంటుంది. మెదడు, మూత్రపిండాలు, గుండె వంటి ముఖ్యమైన అవయవాలపై కూడా ప్రభావం పడవచ్చు. గర్భధారణ సమయంలో కనిపించే కొన్ని ఇతర సమస్యల లక్షణాలతో టీటీపీ లక్షణాలు పోలి ఉండే అవకాశం ఉన్నందున వ్యాధిని సకాలంలో గుర్తించడం అత్యంత కీలకమని వైద్యులు తెలిపారు. యశోద ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అధునాతన పరీక్షలు, ప్లాస్మా మార్పిడి సదుపాయాలు, వివిధ వైద్య విభాగాల సమన్వయంతో అందించిన చికిత్సతో ఈ అరుదైన కేసులో విజయవంతమైన ఫలితం సాధించినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. కామారెడ్డిలో ప్రతి నెల రెండో మంగళవారం డాక్టర్ విక్రమ్ కుమార్ అందుబాటులో ఉంటారని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు నిపుణుల వైద్య సలహాలు పొందేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ మూడు దశాబ్దాలుగా వైద్య సేవలు అందిస్తోందని, హైదరాబాద్‌లో సోమాజిగూడ, సికింద్రాబాద్, మలక్‌పేట్, హైటెక్ సిటీల్లో నాలుగు ఆసుపత్రులతో క్లిష్టమైన, అరుదైన వ్యాధులకు వైద్య సేవలు అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ప్రెస్‌మీట్‌లో యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ సీనియర్ మేనేజర్ సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ లో విద్యార్థులతో మాక్ పోలింగ్

## 721 మంది విద్యార్థులు బ్యాలెట్ పద్ధతిలో ఓటు







**ఎల్లారెడ్డి, ఆగస్టు -11 (ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మోడల్ స్కూల్లో విద్యార్థులకు ప్రజాస్వామ్యంపై అవగాహన కల్పించేందుకు మంగళవారం మాక్ పోలింగ్ నిర్వహించాడం జరిగిందని ప్రిన్సిపాల్ గాంధీ అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంఈఓ రాజులు ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా స్కూల్ హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్ పదవులకు ఎన్నికలు జరిపారు. విద్యార్థులకు ఓటు వేసే విధానంపై ముందుగా అవగాహన కల్పించారు. అనంతరం బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ నిర్వహించి హెడ్ బాయ్, హెడ్ గర్ల్ లను ఎన్నుకున్నారు. మొత్తం 721 మంది విద్యార్థులు మాక్ పోలింగ్ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారాని అన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ రాజులు మాట్లాడుతూ, విద్యార్థులకు మాక్ పోలింగ్ ద్వారా అవగాహన కల్పించడం ఎంతో సంతోషకరమని అన్నారు. ప్రిన్సిపాల్ తోట గాంధీ మాట్లాడుతూ 18 ఏళ్లు వచ్చే వరకు ఆగకుండా ఇప్పటి నుంచే ఓటు వేసే పద్ధతిపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణ అబ్జర్వర్ గా అల్తమాష్ జహంగీర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా రాజశేఖర్, స్టేజ్ వన్ ఆఫీసర్లుగా బలవంతరావు, విద్యా రమణ బాధ్యతలు నిర్వహించారు. ఎన్నికల బందోబస్తును స్కౌట్ విద్యార్థులు పటిష్టంగా చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులు మాట్లాడుతూ బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించడం చాలా బాగుందని, ఓటు వేసే విధానం గురించి తెలుసుకునే అవకాశం దొరికినందుకు సంతోషంగా ఉందని చెప్పారు. కార్యక్రమంలో వెల్లుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎల్లారెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఇస్రోజీవాడి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వమే అండ

**నూతన పీఏసీఎస్ చైర్మన్, 12 మంది డైరెక్టర్లకు ఘన సన్మానం**
**గ్రామ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం**
**పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి**
**వచ్చే సీజన్ నాటికి మొక్కజొన్న, జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు హామీ**
**భారతమాత విగ్రహం నుంచి గొల్లపల్లి రోడ్డు వరకు 2 కి.మీ. బీటీ రోడ్డు, మినీ గోదాం మంజూరు చేయాలని వినతి**



**కామారెడ్డి టౌన్ ఆగస్టు 11 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో రైతుల సంక్షేమం, గ్రామ అభివృద్ధి అంశాలపై ప్రత్యేక చర్చ జరిగింది. గ్రామంలోని రైతు వేదికలో నూతనంగా ఎన్నికైన వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, 12 మంది డైరెక్టర్లకు గ్రామ ప్రజలు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానం నిర్వహించారు. నూతన పాలకవర్గాన్ని శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో పీఏసీఎస్ కీలక పాత్ర పోషించాలని, గ్రామ రైతులకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని పలువురు ఆకాంక్షించారు.

ఈ సన్మాన కార్యక్రమం సందర్భంగా గ్రామ అభివృద్ధి, రైతుల సమస్యలు, పంటల కొనుగోలు, రహదారి సౌకర్యం, పంటల నిల్వకు గోదాం వంటి పలు కీలక అంశాలు చర్చకు వచ్చాయి. గ్రామ రైతులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు పంటలకు గిట్టుబాటు ధర లభించేలా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని నాయకులు వివరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు కానుకంటి చిన్న సాయిలు, కుమార్ గౌడ్ తదితరులను ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన 12 మంది డైరెక్టర్లను కూడా సత్కరించి వారి పదవీకాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోకోటి సుదర్శన్ రావు డి సి సి జనరల్ సెక్రెటరీ రవి పాటిల్ రవి తేజ గౌడ్ భూమిని బాలరాజు, డైరెక్టర్ చిన్న సాయిలు, వార్డు సభ్యుడు దుబ్బాక సంతోష్, ఏఈఓలు దేవేంద్ర, ప్రతిమ, జీపీఓ రవి, ఇస్రోజీవాడి మాజీ సర్పంచ్ శ్యామల బాబు, గర్గుల్ మాజీ సర్పంచ్ నర్సింలుతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలి**

ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోకోటి సుదర్శన్ రావు మాట్లాడుతూ ఇస్రోజీవాడి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. గ్రామంలో వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతుల సంఖ్య అధికంగా ఉన్నందున రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం అత్యంత అవసరమన్నారు.

గ్రామంలో ప్రధానంగా రహదారి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఇస్రోజీవాడి భారతమాత ఆలయం నుంచి గొల్లపల్లి రోడ్డు వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ రహదారి అధ్వానంగా ఉండటం వల్ల వర్షాకాలంలో గ్రామ ప్రజలు, రైతులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పంటలను తరలించే సమయంలో రైతులకు మరింత ఇబ్బంది ఏర్పడుతోందని పేర్కొన్నారు. రహదారి నిర్మాణం పూర్తయితే ఇస్రోజీవాడి గ్రామానికి రాకపోకలు మరింత మెరుగుపడటంతో పాటు రైతులు తమ పంటలను మార్కెట్లకు, కొనుగోలు కేంద్రాలకు సులభంగా తరలించుకునే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు.

**మినీ గోదాం ఏర్పాటు చేయాలి**

ఇస్రోజీవాడి గ్రామంలో రైతుల కోసం మినీ గోదాం ఏర్పాటు చేయాలని కూడా మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరారు. పంట చేతికి వచ్చిన సమయంలో మార్కెట్ పరిస్థితులను బట్టి ధరలు తగ్గితే రైతులు తప్పనిసరిగా పంటను విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. గ్రామంలో గోదాం సదుపాయం అందుబాటులోకి వస్తే రైతులు తమ పంటలను కొంతకాలం నిల్వ చేసుకుని మార్కెట్‌లో మంచి ధర వచ్చిన సమయంలో విక్రయించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో రైతుల కోసం గోదాం సదుపాయాలను పెంచుతున్న నేపథ్యంలో ఇస్రోజీవాడికి కూడా మినీ గోదాం మంజూరు చేయాలని కోరారు.

**మొక్కజొన్న, జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి**

ఇస్రోజీవాడి గ్రామంలో వచ్చే వ్యవసాయ సీజన్ నాటికి మొక్కజొన్న, జొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నాయకులు కోరారు. గ్రామ పరిసర ప్రాంతాల్లో రైతులు మొక్కజొన్న, జొన్న పంటలను పెద్ద ఎత్తున సాగు చేస్తున్నారని, పంటను విక్రయించేందుకు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. గ్రామంలోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే రైతులకు రవాణా ఖర్చులు తగ్గుతాయని, సమయం కూడా ఆదా అవుతుందని అన్నారు. అంతేకాకుండా పంటను సకాలంలో విక్రయించుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.రైతులు పండించిన పంటకు సరైన ధర లభించేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. వచ్చే సీజన్ ప్రారంభానికి ముందే కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**వెంటనే స్పందించిన పీఏసీఎస్ చైర్మన్**

గ్రామ ప్రజలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరిన సమస్యలపై పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఇస్రోజీవాడి గ్రామ ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా మొక్కజొన్న, జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించి వచ్చే సీజన్ నాటికి గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ దృష్టికి కూడా తీసుకెళ్తానని తెలిపారు. గ్రామంలో బీటీ రోడ్డు, మినీ గోదాం తదితర అభివృద్ధి పనుల విషయాన్ని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని అన్నారు.

**రైతుల సంక్షేమానికి పీఏసీఎస్ అండ**

వ్యవసాయ సహకార సంఘం రైతులకు మరింత చేరువగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పలువురు నాయకులు అన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పంట కొనుగోలు తదితర అంశాల్లో సహకార సంఘం ద్వారా అందే సేవలను మరింత బలోపేతం చేయాలని కోరారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు రైతులకు అందేలా పీఏసీఎస్ పాలకవర్గం కృషి చేయాలని సూచించారు.

నూతనంగా ఎన్నికైన చైర్మన్, డైరెక్టర్లు గ్రామ రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలని గ్రామస్తులు కోరారు.

ఇస్రోజీవాడికి కాంగ్రెస్ ప్రభుత్వమే అండ

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ ఇస్రోజీవాడి గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వమే అండగా నిలుస్తుందని అన్నారు. గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పలు అభివృద్ధి పనులు ప్రస్తుతం ప్రభుత్వం దృష్టికి వెళ్తున్నాయని తెలిపారు.

గతంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఇస్రోజీవాడి గ్రామానికి ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని, గ్రామ ప్రజలు కోరిన అనేక పనులు పెండింగ్‌లోనే ఉండిపోయాయని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తుండటంతో ఇస్రోజీవాడి గ్రామ ప్రజల్లో కొత్త ఆశలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు.

గ్రామానికి అవసరమైన బీటీ రోడ్డు, మినీ గోదాం, పంట కొనుగోలు కేంద్రం వంటి ముఖ్యమైన పనులు మంజూరు చేయించేందుకు స్థానిక నాయకులు, పీఏసీఎస్ పాలకవర్గం, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

"మా గ్రామానికి కాంగ్రెస్ ప్రభుత్వమే అండగా నిలుస్తోంది. గ్రామ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు కృషి చేస్తాం" అని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.

గ్రామ ప్రజల్లో హర్షం

నూతన పీఏసీఎస్ చైర్మన్, 12 మంది డైరెక్టర్లను గ్రామ రైతు వేదికలో ఘనంగా సన్మానించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నూతన పాలకవర్గం రైతుల సంక్షేమం, గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

ముఖ్యంగా వచ్చే సీజన్ నాటికి గ్రామంలో మొక్కజొన్న, జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని చైర్మన్ హామీ ఇవ్వడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే బీటీ రోడ్డు, మినీ గోదాం ఏర్పాటు అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇస్రోజీవాడి గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అవసరమైన నిధులు మంజూరు చేయించడంతో పాటు రైతుల సమస్యలను పరిష్కరించేందుకు నూతన పీఏసీఎస్ పాలకవర్గం ముందుండి పనిచేయాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమం అనంతరం నూతన పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, 12 మంది డైరెక్టర్లకు గ్రామ ప్రజలు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరోసారి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం గ్రామ అభివృద్ధి, రైతుల సంక్షేమంపై చర్చకు వేదికగా నిలిచింది.

## వైద్య ఆరోగ్య శిబిరం

-- డాక్టర్ రమ్య, చైతన్య



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 11 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం గిద్ద గ్రామంలో ని రాదాయిపల్లి లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రామారెడ్డి ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ సరిత, ఉపసర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డా చైతన్య, డా, రమ్య శ్రీ, పీహెచ్‌సీ రామారెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి చికిత్స అందించారు. శిబిరంలో మొత్తం 67 మంది అవుట్ పేషెంట్లకు వైద్య సేవలు అందించారు. వీరిలో 6 మంది జ్వరంతో బాధపడుతున్న వారికి , 8 షుగర్ వ్యాధి ఉన్నవారికి,ప్రత్యేకంగా పరీక్షించి, 39 మందికి జనరల్ సమస్యలు ఉన్నవారికి అవసరమైన మందులను అందించి చికిత్స చేశారు. ఈ కార్యక్రమం లో మొగుళ్ళ ప్రవీణ్ గౌడ్, పంచాయితీ సెక్రటరీ, వైద్య సిబ్బంది రాజమణి, చంద్రకళ, శ్రీహరి, ఆశలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్‌ను పటిష్టం చేయాలి




**గాంధారి, ఆగస్టు 11 (ప్రజాజ్యోతి )** ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు గాంధారి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మండల యూత్ కాంగ్రెస్ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ బండారి పరమేశ్వర్ ఆధ్వర్యంలో, నియోజకవర్గ అధ్యక్షుడు సర్దార్ నాయక్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మండలంలోని యూత్ కాంగ్రెస్ కార్యకలాపాలు, పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, యువతను పార్టీతో మరింతగా అనుసంధానం చేయడం తదితర అంశాలపై చర్చించారు. గ్రామస్థాయిలో యూత్ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసి, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులు సూచించారు.ఈ సమావేశంలో మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు గణేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగ్లూర్ రాజు, ఉపాధ్యక్షులు వినయ్ కుమార్, ఆంజనేయులు, కార్యదర్శులు గణేష్, ప్రకాష్, టౌన్ యూత్ అధ్యక్షుడు ప్రశాంత్, విలేజ్ యూత్ అధ్యక్షులు జగన్, గణేష్, సోషల్ మీడియా ప్రతినిధులు ఆదర్శ్, విక్రమ్‌తో పాటు కుమ్మరి రవి, పరవేశ్, మోహన్ తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అర్హులకు చేయూత.. పింఛన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**ఆగస్టు 31 వరకు అవకాశం.. కొత్త దరఖాస్తుదారులకు మాత్రమే**
**కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



**గాంధారి, ఆగస్టు 11 (ప్రజాజ్యోతి )** చేయూత సామాజిక భద్రత పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 31వ తేదీ వరకు ఉంటుందని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రత, భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు.ఒంటరి మహిళలు, వితంతువులు, వికలాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, డయాలసిస్ రోగులతో పాటు థలసేమియా, సికిల్‌సెల్ అనీమియా, హిమోఫిలియా వంటి రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులు ఎప్రవఎబ్ప్రుఖ్.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీజ.ఱఅ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఇప్పటికే పంచాయతీ, వార్డు కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని, కొత్తగా అర్హత పొందిన వారు మాత్రమే అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.అర్హులైన వారు గడువులోగా దరఖాస్తు చేసుకుని ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని గాంధారి ఎంపీడీఓ రాజేశ్వర్ తెలిపారు. అర్హులైన వితంతువులు, ఒంటరి మహిళలు దరఖాస్తు చేసుకునేలా స్వయం సహాయక సంఘాలు సహకరించాలని కోరారు. చివరి తేదీ వరకు వేచి చూడకుండా అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## అదనంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

-మొదటిపేజీ తరువాయి

ఎదుర్కొంటున్నాయని, మొదటి విడతలో ఇళ్ల మంజూరులో అవకాశం దక్కని అర్హులైన, నిజమైన లబ్ధిదారులందరికీ అవకాశం కల్పించేలా అదనపు ఇళ్లను మంజూరు చేయాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మంత్రిని కోరారు.

అలాగే ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు పొందిన లబ్ధిదారులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులు, నిర్మాణ దశలకు అనుసంధానమైన విడతల చెల్లింపులను త్వరితగతిన విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. నిధులు సకాలంలో అందితే లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

## కాంగ్రెస్‌పై పోచారం తిరుగుబాటు జెండా!

**కేసీఆర్ హయాంలోనే బాన్సువాడ అభివృద్ధి -- పదవులు నాకు కొత్త కాదు**
**కొంతమంది దుర్మార్గుల వల్లే పార్టీ మారాల్సి వచ్చింది..**
**కాంగ్రెస్‌లో నాలాంటి వారికి మెలగడం కష్టం: పోచారం**



**బీర్కూర్, ప్రజాజ్యోతి, ఆగస్టు 11:** బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం బీర్కూర్ మంజీరా నది వద్ద అన్నదాతలు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం, వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరానని పోచారం తెలిపారు. అయితే పార్టీలో చేరిన తర్వాత పరిస్థితులు మారిపోయాయని అన్నారు. కొంతమంది దుర్మార్గుల కారణంగానే తాను పార్టీ మారాల్సిన పరిస్థితి ఏర్పడిందని భావోద్వేగానికి గురయ్యారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే కేసీఆర్‌ను వదిలి కాంగ్రెస్‌లో చేరా అని స్పష్టం చేసిన పోచారం.. తన స్వార్థం కోసం పార్టీ మారలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో నాలాంటి వారికి మెలగడం సాధ్యం కాదంటూ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ మంత్రుల తీరుపై పరోక్షంగా తీవ్ర విమర్శలు చేశారు. తనకు పదవులు కొత్త కాదని, ఎమ్మెల్యే నుంచి శాసనసభ స్పీకర్ వరకు అనేక పదవులు చేపట్టానని పేర్కొన్నారు. అధికారం కోసం తనకు ఎలాంటి ఆశ లేదని, ఎప్పుడూ ప్రజల పక్షాన ఉంటానని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే బాన్సువాడ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందని పోచారం గుర్తుచేశారు. అభివృద్ధి పనులకు నిధులు అవసరమైతే కేసీఆర్ వెంటనే స్పందించి మంజూరు చేసేవారని పేర్కొంటూ ఆయన సేవలను స్మరించుకున్నారు. తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



**సదాశివనగర్, రాష్ట్ర 11 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం ఉత్నూర్ గ్రామానికి చెందిన మద్దికుంట సాయిలు కుమారుడు మద్దికుంట సాయికుమార్ గత నెల 28 నాడు బైకు యాక్సిడెంట్ లో మరణించడం జరిగింది మంగళవారం ఎల్లారెడ్డి అసెంబ్లీ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్. సాయికుమార్ కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే వెంట స్థానిక బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గ్రామ అధ్యక్షులు గుండ్ల శ్రీకాంత్. మాజీ ఉపసర్పంచ్ శివ పాటిల్. వార్డు మెంబర్ చాకలి మహేష్. మనంజి శ్రీకాంత్. విశ్వనాథ్ సతీష్ గుండ్ల శేఖర్ కయ్యాల రవి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక

-మొదటిపేజీ తరువాయి

ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యంతో ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు:అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మంజూరైన ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి జాప్యం లేకుండా, ప్రతి దశలో పురోగతిని పరిశీలిస్తూ లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు. పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. జలసిరి కార్యక్రమం:ప్రతి చుక్క వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచే విధంగా జలసిరి కార్యక్రమాన్ని గ్రామాల్లో విస్తృతంగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, నీటి వృథాను అరికట్టడం, చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామస్థుల భాగస్వామ్యంతో నీటి సంరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చాలని అన్నారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించిన అన్ని కార్యక్రమాలను శాఖల మధ్య సమన్వయంతో, పారదర్శకంగా, నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి. డిఆర్డిఓ దామోదర్ రెడ్డి. డిపిఓ మురళి. సీఈఓ చందర్. ఎంపీడీవోలు స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# రైలులో ఎండు గంజాయి పట్టివేత

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించరు.ఇట్టి దాడులలో 6 కిలోల ఎండు గంజాయి లభ్యం, నిందుతులు ఎవరు పట్టుబడులేరు నిందుతుల కోసం గాలింపు కొనసాగుతుందని ఎక్సైజ్ సిఐ సంపత కృష్ణ, తెలిపారు. ఇట్టి దాడులలో కామారెడ్డి ఎక్సైజ్ సీ–మె సంపత్ కృష్ణ, డిటిఎఫ్ సిఐ సుందల్ సింగ్, ఎస్సైలు విక్రమ??కుమార శ్రీనివాస రావు, శరత్ కుమార్, ట్రైని ఎస్సైలు, అనిల్, మధు సిబ్బంది. జాన్, ఫరీద్, అమృత్ రెడ్డి, శంకర్, పవన్, నర్సింలు, శరత్, దినేష్, రాజు, రాజు పాల్గొన్నారు.

# బాన్సువాడలో మారుతున్న రాజకీయ సమీకరణాలు!

**ఏనుగు దూకుడుతో పాత కాంగ్రెస్ నేతల్లో కొత్త భరోసా**

**పార్టీ బలోపేతంపై ఫోకస్.. పోచారం వర్సెస్ ఏనుగు చర్చ**

**బీర్కూర్, ప్రజాజ్యోతి, ఆగస్టు 11:** బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలు జోరందుకోవడంతో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయనే చర్చ మొదలైంది. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేస్తూ, కార్యకర్తలు–-నాయకులకు అందుబాటులో ఉంటుండటంతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. ఇందులో భాగంగా నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణానికి సంబంధించిన కార్యక్రమానికి ఏర్పాట్లు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. నియోజకవర్గంలో పార్టీకి బలమైన సంస్థాగత పునాది ఏర్పాటు చేయడంతో పాటు గ్రామస్థాయి నుంచి కార్యకర్తలను సమన్వయం చేసేందుకు రవీందర్‌రెడ్డి దూకుడుగా ముందుకు సాగుతున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.



బాన్సువాడ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం, బలమైన రాజకీయ ప్రభావం కలిగిన పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఉన్న నేపథ్యంలో.. ఏనుగు రవీందర్‌రెడ్డి చురుకైన రాజకీయ కార్యాచరణతో తన స్థావరాన్ని బలోపేతం చేసుకుంటుండటం ఆసక్తిని రేపుతోంది. ముఖ్యంగా గతంలో కాంగ్రెస్‌లో కొనసాగిన నాయకులు, కార్యకర్తల్లో ఏనుగు రవీందర్‌రెడ్డి చురుకుదనం కొత్త భరోసాను కల్పిస్తోందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్‌ను బలోపేతం చేయడం, నాయకులు--కార్యకర్తల మధ్య సమన్వయం పెంచడం, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం వంటి అంశాలపై దృష్టి సారిస్తూ రవీందర్‌రెడ్డి ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే బాన్సువాడలో సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఒకవైపు.. కాంగ్రెస్‌లో కొత్త రాజకీయ ఉత్సాహంతో దూసుకెళ్తున్న ఏనుగు రవీందర్‌రెడ్డి మరోవైపు ఉండటంతో ఇద్దరు నేతల మధ్య రాజకీయ పోటీపై చర్చ మొదలైంది. అయితే ఈ పరిణామాలు భవిష్యత్తులో ఏ స్థాయికి చేరుతాయి? కాంగ్రెస్‌లో ఎలాంటి మార్పులకు దారితీస్తాయి? అనేది రానున్న రోజుల్లో తేలనుంది. కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల నిర్మాణం, వరుస కార్యక్రమాల విస్తరణతో నియోజకవర్గంలో పార్టీ సంస్థాగత బలం పెంచుకునే దిశగా అడుగులు వేస్తుండటం ప్రస్తుతం బాన్సువాడ రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ మాజీ సర్పంచ్ పుల్లేని బాబురావు, ఉపసర్పంచ్ కృష్ణ,వార్డ్ మెంబర్ కృష్ణ పార్టీ సీనియర్ నాయకులు పర్సు హన్మంత్, తోట మాణిక్,సాయిలు కార్యకర్తలు పాలుగోన్నారు.

# నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై పోలీసుల నిఘా

**-- 100కు పైగా ద్విచక్ర వాహనాలు**

**-- దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలింపు**

**కామారెడ్డి టౌన్ ఆగస్టు 11 (ప్రజా జ్యోతి)** జిల్లా కేంద్రంలో నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనాలపై పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు దేవునిపల్లి పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు కలిసి నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను గుర్తించి చర్యలు చేపట్టారు. ఈ తనిఖీల్లో 100కు పైగా ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకుని దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు విధిస్తామని పోలీసులు వాహనదారులకు హెచ్చరించారు.






అదేవిధంగా కొన్ని వాహనాలకు పోలీసుల ఆధ్వర్యంలో దగ్గరుండి నెంబర్ ప్లేట్లను అమర్చించారు. వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని, వాహనాలకు సరైన నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచించారు. ఈ ప్రత్యేక తనిఖీల్లో దేవునిపల్లి సీఐ శ్రీధర్ గౌడ్,ఎస్సై రంజిత్,ఎస్సై బాల్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్సై చంద్రశేఖర్ గౌడ్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సంఘం భవన నిర్మాణానికి ముగ్గు

**సర్పంచ్, ప్రజాప్రతినిధులు**

**మహిళల సంక్షేమానికి భవనం ఎంతో ఉపయోగకరం**

**త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలని ఆకాంక్ష**

**కామారెడ్డి టౌన్ ఆగస్టు 11 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామ మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం మహిళా సంఘం భవన నిర్మాణానికి గ్రామంలో శ్రీకారం చుట్టారు. గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణం కోసం స్థల కొలతలు, మార్కింగ్ (ముగ్గు పోయడం) కార్యక్రమాన్ని ఈరోజు ఘనంగా నిర్వహించారు. మహిళా సంఘం భవన నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని పరిశీలించి, భవన నిర్మాణానికి అవసరమైన కొలతలు తీసుకుని మార్కింగ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిందం మల్లేశ్ మాట్లాడుతూ మహిళా సంఘం భవనం నిర్మాణం గ్రామంలోని మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. మహిళా సంఘాల సమావేశాలు, మహిళల సంక్షేమ కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ప్రత్యేక భవనం అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. భవన నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలతో, వేగంగా పూర్తయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు. ఉపసర్పంచ్ సిద్ధం స్వామి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారని, వారికి అవసరమైన వసతులు కల్పించడంలో గ్రామ పంచాయతీ తరపున సహకారం అందిస్తామని అన్నారు. మహిళా సంఘం భవనం పూర్తయితే గ్రామంలోని మహిళలకు సమావేశాలు నిర్వహించుకోవడంతో పాటు వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. స్థల కొలతలు, మార్కింగ్ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, సాంకేతిక సిబ్బంది




పాల్గొని భవన నిర్మాణానికి సంబంధించిన అంశాలను పరిశీలించారు. భవన నిర్మాణం కోసం స్థలాన్ని కొలిచి, నిర్మాణానికి అనుగుణంగా మార్కింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లి పెద్దమనెవ్వ, షేక్ అజీజ్, లోకోటి మోహన్ రావు, దుబ్బాక సంతోష్, కనకంటి లక్ష్మి, కొత్త బాలమని, కొప్పుల సాయవ్వ, మదాని నవీన్, చెట్కూరి ప్రణీత్ కుమార్, పంచాయతీ సెక్రటరీ రవీందర్ రావు, పి ఆర్ ఏ ఈ ఢ సి సి గంగారెడ్డి, జి పి ఓ రవి, వి వో ఏ శివ కుమార్ భాగ్య లక్ష్మి మహిళా సంఘం అధ్యక్షురాలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ ప్రజలు కూడా కార్యక్రమంలో పాల్గొని మహిళా సంఘం భవన నిర్మాణం చేపట్టడంపై హర్షం వ్యక్తం చేశారు. మహిళా సంఘం భవనం నిర్మాణం త్వరితగతిన పూర్తయి అందుబాటులోకి వస్తే గ్రామంలోని మహిళలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని గ్రామస్తులు తెలిపారు. మహిళల సమావేశాలు, స్వయం సహాయక సంఘాల కార్యక్రమాలు, శిక్షణలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఈ భవనం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. భవన నిర్మాణం త్వరగా పూర్తయి మహిళలకు అందుబాటులోకి రావాలని సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మహిళా సంఘం సభ్యులు, గ్రామస్తులు ఆకాంక్షించారు.

# జైల్ భరోతో కేంద్ర ప్రభుత్వానికి కార్మికుల హెచ్చరిక

**కామారెడ్డి జిల్లాలో భారీగా పాల్గొన్న కార్మిక, ప్రజాసంఘాల నాయకులు--కార్యకర్తలు**

**కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి**

**సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్**

**కామారెడ్డి, టౌన్ ఆగస్టు 11 ప్రజా జ్యోతి** సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర సమాఖ్యల సంయుక్త వేదిక ఇచ్చిన దేశవ్యాప్త పిలుపులో భాగంగా కామారెడ్డి జిల్లాలో నిర్వహించిన జైల్ భరో కార్యక్రమం విజయవంతమైందని సీఐటీయూ జిల్లా కమిటీ ప్రకటించింది. అరెస్టులకు ఏమాత్రం భయపడకుండా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన వందలాది మంది కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, సభ్యులకు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ విప్లవ అభినందనలు తెలిపారు. క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా చేపట్టిన ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లాలో కార్మికులు, రైతులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతాంగ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అరెస్టులకు వెరవకుండా జైల్ భరో కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా కార్మిక, రైతాంగ సమస్యలపై తమ పోరాట పటిమను చాటిచెప్పారని సీఐటీయూ నాయకులు పేర్కొన్నారు.

### ప్రధాన డిమాండ్ల కోసం పోరాటం

ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్



మాట్లాడుతూ కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు, రైతు సంఘాలు సంయుక్తంగా చేపట్టిన ఆందోళనలకు ప్రధానంగా పలు డిమాండ్లు ఉన్నాయని తెలిపారు. నాలుగు కఠినమైన కార్మిక చట్టాలను రద్దు చేయాలి, పటిష్టమైన ఎంఎన్‌ఆర్‌ఈజీఎస్‌ను పునరుద్ధరించాలి, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి, స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) నిర్ణయించాలి, అన్ని వర్గాల కార్మికులకు రూ.42,000 సార్వత్రిక కనీస వేతనం అమలు చేయాలి వంటి ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను పరిరక్షించడంతో పాటు ఉపాధి, కనీస వేతనం, సామాజిక భద్రత వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసే విధానాలను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

### ప్రజల్లో డిమాండ్లకు పెరుగుతున్న మద్దతు

కామారెడ్డి జిల్లాలో జైల్ భరో కార్యక్రమానికి లభించిన స్పందన కార్మికులు, రైతులు లేవనెత్తుతున్న సమస్యలు ప్రజల్లో ప్రతిధ్వనిస్తున్నాయని నిరూపిస్తోందని చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వానికి ఒక హెచ్చరికగా నిలిచిందని పేర్కొన్నారు. కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిలిపివేసి, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.
కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, ఇతర వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. క్షేత్రస్థాయి నుంచి వస్తున్న హెచ్చరికలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని, భారత కార్మికులు, రైతులు లేవనెత్తిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేసిన కార్మికులు, రైతులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, సభ్యులందరికీ సీఐటీయూ జిల్లా కమిటీ తరఫున చంద్రశేఖర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ కార్మిక, రైతాంగ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమాలను కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు.

# రాఘవపూర్‌లో కల్యాణలక్ష్మి చెక్కు అందజేత





**భూక్య లక్ష్మికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి**

**పేద కుటుంబాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**

**అర్హులందరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చర్యలు**

**కామారెడ్డి టౌన్ ఆగస్టు 11 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం, రాఘవ పూర్ గ్రామంలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఆర్థికంగా అండగా నిలుస్తున్నాయని కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. కామారెడ్డి మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన భూక్య లక్ష్మికి ప్రభుత్వం మంజూరు చేసిన కల్యాణలక్ష్మి పథకం చెక్కును ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కల్యాణలక్ష్మి పథకం ద్వారా పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహ సమయంలో ఎదురయ్యే ఆర్థిక ఇబ్బందులను తగ్గించేందుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పేద కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.

### పేద కుటుంబాలకు కల్యాణలక్ష్మి భరోసా

ఆడపిల్ల వివాహం అనేది ప్రతి కుటుంబానికి ముఖ్యమైన ఘట్టమని, అయితే ఆర్థిక ఇబ్బందులు ఉన్న కుటుంబాలకు వివాహ ఖర్చులు భారంగా మారుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. అలాంటి కుటుంబాలకు కల్యాణలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాఘవపూర్ గ్రామానికి చెందిన భూక్య లక్ష్మికి కల్యాణలక్ష్మి చెక్కు అందజేయడంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. తమ కుటుంబానికి ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

### అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి

గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడంలో స్థానిక ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ తదితర సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.
కల్యాణలక్ష్మి చెక్కును అందుకున్న భూక్య లక్ష్మి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు ఇలాంటి సంక్షేమ పథకాలు ఎంతో అవసరమని గ్రామస్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, రాఘవపూర్ గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల్ నరేష్, ఉపసర్పంచ్ నరేష్, జీపీ ఓ రవితో పాటు గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. రాఘవపూర్ గ్రామంలో కల్యాణలక్ష్మి చెక్కు అందజేసిన కార్యక్రమం సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంతో వారి కుటుంబాలకు కొంతమేర ఆర్థిక భరోసా లభిస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు కొనసాగించాలని గ్రామస్తులు కోరారు.

## తిమ్మాపూర్‌లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



**ఎల్లారెడ్డి, ఆగస్టు -11(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మాత్తమల్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామస్తులకు సాధారణ వైద్య పరీక్షలు, రక్తపోటు, షుగర్ పరీక్షలు నిర్వహించారు. వైద్యులు ప్రజలకు వివిధ అనారోగ్యాల గురించి అవగాహన కల్పించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు కూడా ఈ క్యాంపులో పాల్గొన్నారు. వైద్య సిబ్బంది అందరికీ సక్రమంగా పరీక్షలు చేసి తగిన సలహాలు ఇచ్చారు. గ్రామంలో ఇలాంటి శిబిరాలు నిర్వహించడం వల్ల ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స పొందే అవకాశం ఉంటుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో సర్పంచ్ సోని ప్రకాష్, ఉపసర్పంచ్ సతీష్, వార్డు సభ్యులు నీల సంగమేశ్వర్,వైద్య సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్వచ ఆటో, రిక్షా కార్మికుల ధర్నా

**హైదరాబాద్** స్వచ్ఛ ఆటో, రిక్షా కార్మికులు మంగళవారం నాడు మాదాపూర్ లోని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ను ముట్టడించారు. దాదాపు వెయ్యిమంది కార్మికులు సిఎంసి కార్యాలయం ముట్టడించారు. పోలీసులు వారిని ప్రధాన గేటు వద్ద అడ్డుకున్నారు. కార్మికులు రాంకీ గో బ్యాక్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. సిఎంసి కమిషనర్ నిర్ణయాలు తమపొట్టకొట్టె విధంగా ఉన్నాయని... తమను యదా స్థితిలో కొనసాగించాలని డిమాండ్ చేసారు. స్వచ సిఎంసి పేరుతో చెత్త పన్ను తమకి దక్కకుండా ఆస్థి పన్నుతోపాటు వసూలు చేయడం సరికాదు. తమ ఆటోలను యదాస్థితిలో కొనసాగించాలని.. ఎలక్ట్రికల్ ఆటోల పేరుతో తమ పొట్టకొట్టవద్దని కార్మికులు డిమాండ్ చేసారు.

## రాయదుర్గంలో డ్రగ్స్ పట్టివేత

**హైదరాబాద్ :** ఎస్ఓటీ నార్సింగి టీమ్, రాయదుర్గం పోలీసులు సంయుక్తంగా కలిసి చేసిన ఆపరేషన్ లో మధురానగర్ లోని పోచమ్మ ఆలయం సమీపం లో ముగ్గురుని అదుపులోకి తీసుకున్నారు. బిహార్ కు చెందిన 23 ఏళ్ల కృష్ణ కుమార్ ను అదుపులోకి తీసుకోని 2.8 కిలోల ఎండు గంజాయి మరియు 6 గ్రాముల హెరాయిన్ స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి మరియు హెరాయిన్ విలువ సుమారు రెండున్నర లక్షలు గా తెలిపారు. కృష్ణ కుమార్ హౌస్కీపింగ్ సూపర్వైజర్ గా పనిచేస్తు డ్రగ్స్ దందా నడుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. కృష్ణ కుమార్ వద్ద గంజాయి కొనుగోలు చేసేందుకు వచ్చిన బిహార్కు చెందిన కార్మికులు రోషన్, అభిషేక్ కుమార్లను సైతం పోలీసులు అదుపులోకు తీసుకుననారు. రోషన్, అభిషేక్ లకు యూరిన్ పరీక్షల్లో డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారించారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ప్రధాన నిందితులు బంటి కుమార్, అమర్ కుమార్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.పరారీలో వున్న ఇద్దరినీ నిందితులను పట్టుకునేందుకు రంగంలోకి దిగిన పోలీసులు, ఎన్డీపీఎస్ యాక్టు క్రింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రాణహిత నీటిని వినియోగించేందుకు

## తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మించాలి

**సుందిళ్ల బ్యారేజీపై డ్యామ్ సేఫ్టీ సంస్థ నిర్ణయమే కీలకం..**

**నిపుణులతో చర్చించి ప్రభుత్వానికి ప్రతిపాదన ఇవ్వాలి**

**హైదరాబాద్:** తెలంగాణలో సాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రాణహిత జలాలను వినియోగించుకోవడం అత్యంత కీలకమని, అందుకు తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం చేయడం తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని పలువురు నిపుణులు, సాగునీటి ఉద్యమకారులు అభిప్రాయపడ్డారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడంతో పాటు ప్రాణహిత నుంచి నీటిని వినియోగించుకునే తాత్కాలిక, దీర్ఘకాలిక మార్గాలను ప్రభుత్వం పరిశీలించాలని కోరారు.కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై భద్రతాపరమైన సమస్యలు ఉన్న నేపథ్యంలో, సంబంధిత డ్యామ్ సేఫ్టీ సంస్థలు ఇచ్చే సాంకేతిక నివేదికలు, నిర్ణయాలను ప్రభుత్వం తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. బ్యారేజీలను ఉపయోగించరాదని సాంకేతికంగా నిర్ణయించిన పరిస్థితుల్లో, సంబంధిత అధికారులైనా, మంత్రులైనా, ప్రభుత్వం అయినా స్వతంత్రంగా వాటిని వినియోగించడానికి నిర్ణయం తీసుకోకూడదని అన్నారు.బ్యారేజీలకు అవసరమైన మరమ్మతులు పూర్తయ్యాయని, భద్రతకు ఎలాంటి ప్రమాదం లేదని సంబంధిత నిపుణుల సంస్థలు స్పష్టంగా ధ్రువీకరించిన తర్వాత మాత్రమే వాటి వినియోగంపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

### ప్రాణహిత జలాలే ప్రత్యామ్నాయం

మరోవైపు తెలంగాణలో నీటి అవసరాలను తీర్చగలిగే స్థాయిలో ప్రాణహిత నదిలో నీటి లభ్యత ఉందని, ఆ నీటిని వినియోగించుకోవడానికి తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం కీలకమని పేర్కొన్నారు.తుమ్మిడిహెట్టి నుంచి మైలారం వైపు ఇప్పటికే పెద్దమేరకు కాలువ నిర్మాణం పూర్తయిందని, మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి, అవసరమైతే తాత్కాలికంగా మోటార్లు, పంపుల ద్వారా ప్రాణహిత నీటిని కాలువలోకి ఎత్తిపోసి వినియోగించుకునే అవకాశాన్ని పరిశీలించాలని సూచించారు.కాలువ వ్యవస్థను పూర్తిస్థాయిలో సిద్ధం చేసి, భవిష్యత్తులో శాశ్వత పరిష్కారంగా తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు.ఉమ్మడి ఆదిలాబాద్ అవసరాలకు తుమ్మిడిహెట్టి కీలకంఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, మంచిర్యాల తదితర ప్రాంతాల సాగు, తాగునీటి అవసరాలను ప్రస్తుత ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో తీర్చలేకపోతున్నాయని పేర్కొన్నారు. అందువల్ల తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మించి ప్రాణహిత జలాలను వినియోగించుకోవడం ద్వారా ఈ ప్రాంతాలకు నీటి భద్రత కల్పించవచ్చని అన్నారు.తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు విషయంలో గతంలో జరిగిన ఆలస్యాన్ని ఇక కొనసాగించకుండా, ప్రభుత్వం తక్షణమే సాంకేతిక అధ్యయనం చేయించి నిర్మాణానికి సంబంధించిన స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## కొత్తగూడెం వీకే వర్క్‌షాప్

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**కొత్తగూడెం :** కొత్తగూడెం ఏరియాలోని వీకే వర్క్‌షాప్‌ను నూతన ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి గట్టయ్య మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వర్క్‌షాప్‌లోని అన్ని సెక్షన్ల కార్మికులు, పిట్ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం వర్క్‌షాప్ హెచ్‌ఓడీ క్రిస్టోఫర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కార్మికుల సమస్యలపై చర్చించారు. వర్క్‌షాప్‌లో మ్యాన్‌పవర్ పెంపు, కార్మికులకు ప్లే డేలు, పీహెచ్‌డీలు పెంపు, క్యాంటీన్ హాల్ ఏర్పాటు, ఎలక్ట్రీషియన్లకు రైన్‌కోట్లు, ప్యాంట్, షర్ట్ అందజేత, ఈఓటీ యంత్రాలను త్వరగా సమకూర్చడం వంటి డిమాండ్లను ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా మహిళా కార్మికుల కోసం ప్రత్యేక రెస్ట్‌రూమ్, ఇండోర్ కార్మికులకు రెస్ట్‌రూమ్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్మికుల భద్రత, సౌకర్యాల విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని గట్టయ్య విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై వర్క్‌షాప్ హెచ్‌ఓడీ క్రిస్టోఫర్ సానుకూలంగా స్పందించారు. గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శిగా ఎన్నికైన గట్టయ్యకు అభినందనలు తెలిపారు. వర్క్‌షాప్ సమస్యలపై ఇప్పటికే ఉన్నతాధికారులతో చర్చిస్తున్నామని, త్వరలోనే సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపునకు ప్రత్యేక దృష్టి

**పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను 15 రోజుల్లోగా పూర్తి చేయాలి**

**తరగతి గదిలో వంట చేయడం పట్ల కలెక్టర్ అసంతృప్తి..**

**వంట గదిలో మాత్రమే మధ్యాహ్న భోజనం తయారు చేయాలని ఆదేశం**

**పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి**

**విద్యార్థులకు ఆహ్లాదకరమైన, సురక్షితమైన విద్యా వాతావరణం కల్పించాలి**

**రఘునాథపల్లి మండలం, కోమల్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ :** మంగళవారం, జిల్లాలోని రఘునాథపల్లి మండలం, కోమల్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా సందర్శించి, పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన, మౌలిక వసతులు, ఏకరూప దుస్తుల పంపిణీ, పారిశు ధ్యం, మధ్యాహ్న భోజన నిర్వహణ, తదితర అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి, విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. విద్యార్థుల అభ్యసన స్థాయి, పాఠ్యాంశాలపై వారి అవగాహనను పరిశీలించారు.5వ తరగతిలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు? అని హెడ్ మాస్టర్ ను అడుగగా, 13 మంది విద్యార్థులు ఉన్నట్లు కలెక్టర్ కు వివరించారు. అదే విధంగా పాఠశాలలో మొత్తం 45 మంది విద్యార్థులు ఉన్నట్లు హెడ్ మాస్టర్ ను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, తరగతి గదుల్లో బోధనా విధానం పర్యవేక్షించి, పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందించే ఏకరూప దుస్తులు అందాయా? అనిఉపాధ్యాయులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు.అసంపూర్తిగా ఉన్న పాఠశాల అదనపు తరగతి గదుల భవనాన్ని పరిశీలించిన కలెక్టర్, గోడలు, విద్యుత్, తలుపుల ఏర్పాటు, ప్లాస్టరింగ్ వంటి నిర్మాణ పనులను 15 రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.పాఠశాలలోని తరగతి గదిలోనే వంట చేస్తున్న విషయాన్ని గమనించిన కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు చదువుకునే తరగతి గదులను వంట కోసం వినియోగించడం సరికాదని తెలిపారు. మధ్యాహ్న భోజనం కోసం ఏర్పాటు చేసిన వంట గదిలోనే వంట చేయాలని ఆదేశించారు.వంట సమయంలో పొగ, వేడి, ఆహార పదార్థాల వల్ల తరగతి గదులు అపరిశుభ్రంగా మారడంతో పాటు విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. వంట గదిని పరిశుభ్రంగా ఉంచుతూ, విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన మధ్యాహ్న భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పాఠశాల ఆవరణ, టాయిలెట్స్, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాల ఆవరణలో ఎక్కడా చెత్త, వ్యర్థాలు పేరుకుపోకుండా నిరంతరం శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని అదేశించారు.ఈ పరిశీలనలో హెడ్ మాస్టర్ జాన్, సర్పంచి, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**విద్యార్థుల ప్రవేశాలు పెరిగిన పాఠశాలలకు అవసరమైన మేర ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలి**

**జిల్లాలో ఏ పాఠశాల కూడా సింగిల్ టీచర్ పాఠశాలగా ఉండకూడదు**

**ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయుల లభ్యత, విద్యార్థులకు నాణ్యమైన బోధన అందేలా పర్యవేక్షణ ఉండాలి**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్, విద్యా శాఖ అధికారి సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, విద్యా శాఖ అధికారి సందీప్ కుమార్ ఝా ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల ప్రవేశాలు పెరిగిన పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు, విద్యార్థుల విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, పాఠశాలల తనిఖీలు, తదితర అంశాలపై క్షుణ్ణంగా సమీక్షించారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల కేటాయింపు ఉండేలా వర్క్ అడ్జస్ట్మెంట్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య అవసరానికి మించి ఉండగా, మరికొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉండే పరిస్థితి ఉండకూడదన్నారు. ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలను గుర్తించి, అవసరమైన మేరకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని ఆదేశించారు.జిల్లాలో ఏ పాఠశాల కూడా సింగిల్ టీచర్ పాఠశాలగా ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయిని గుర్తించి, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధతో బోధన అందించాలని, విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా పని చేయాలన్నారు. "ఫోకస్‌తో పనిచేస్తే విద్యా రంగంలో మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చు. ప్రతి చర్య చివరికి విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేలా ఉండాలి" అని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలోని అన్ని పాఠశాలలను అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు. పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు, బోధనా ప్రక్రియ, విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తదితర అంశాలను పరిశీలించాలని సూచించారు."మిషన్ శిఖరం" కార్యక్రమం కింద జిల్లాలోని ప్రతి పాఠశాల పరిస్థితిపై స్పష్టమైన నివేదిక వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా పకడ్బందీగా రూపొందించా లని ఆదేశించారు.పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఏ పాఠశాలలోనైనా భవనం, తరగతి గదులు, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతులకు సంబంధించి మరమ్మతులు అవసరమైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు సురక్షితమైన, అనుకూలమైన వాతావరణంలో చదువుకునేలా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలని అన్నారు.ఉపాధ్యాయులు పాఠశాలల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, ఉపాధ్యాయుల కేటాయింపులో అవసరాన్ని ప్రాధాన్యతగా తీసుకొని, ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలకు ముందుగా సర్దుబాటు చేయాలని ఆదేశించారు.మహిళా ఉపాధ్యాయులకు అవసరమైన సందర్భాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. పాఠశాలల అవసరాలు, విద్యార్థుల సంఖ్య, బోధనా పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని ఉపాధ్యాయుల సర్దుబాటు చేపట్టాలని తెలిపారు.జిల్లాలోని అఖీబ (క్లస్టర్ రిసోర్స్ టీచర్లు) తమ పరిధిలోని పాఠశాలలను నిరంతరం సందర్శిస్తూ, విద్యా ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. అఖీలు కేవలం నివేదికలు సమర్పించడం కాకుండా, పాఠశాలల్లో వాస్తవ పరిస్థితులను పరిశీలించి, ఉపాధ్యాయులకు అవసరమైన అకడమిక్ సపోర్ట్ అందించాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని పాఠశాలలకు ఇంటర్నెట్ సౌకర్యం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ అకాడమీ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని తెలిపారు.అదే విధంగా 'ఫాస్ట్ మ్యాథ్స్' పుస్తకాలను విద్యార్థులతో నిరంతరం సాధన చేయించాలని సూచించారు. గణితంపై విద్యార్థుల్లో ఆసక్తి, వేగం, ప్రాథమిక నైపుణ్యాలు పెంపొందించేలా రోజువారీ అభ్యాసానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ప్రతి పాఠశాల, ప్రతి ఉపాధ్యాయుడు, ప్రతి అధికారి తమ బాధ్యతను పూర్తి స్థాయిలో నిర్వర్తిస్తూ విద్యార్థుల ప్రయోజనమే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో విద్యా శాఖ ఏడీ శ్రీనివాస్, జీసీడీఓ గౌసియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

## ర్యాపిడో పేరుతో కొత్త మోసం




**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని చారిత్రక చార్మినార్ సమీపంలో ఓ యువతి పట్ల నకిలీ రాపిడో డ్రైవర్ అనుమానాస్పదంగా ప్రవర్తించిన ఘటన కలకలం రేపింది. రాత్రి సమయంలో ఒంటరిగా ఉన్న యువతిని లక్ష్యంగా చేసుకున్న ఆగంతకుడి బండారాన్ని ఆమె తన సమయస్ఫూర్తితో బయటపెట్టింది. ఈ ఘటన ప్రయాణికుల భద్రతపై మరోసారి చర్చను రేకెత్తించింది.కంటెంట్ క్రియేటర్ సిద్ధేశ్వరి సుగంత్ రాత్రి 9 గంటల సమయంలో చార్మినార్ వద్ద ఆటో కోసం వేచి చూస్తోంది. అదే సమయంలో స్కూటర్‌పై వచ్చిన ఓ వ్యక్తి, "ఎక్కడికి వెళ్లాలి రాపిడో కావాలా మేడమ్?" అని అడిగాడు. అయితే, అతడి స్కూటర్‌కు నంబర్ ప్లేట్ లేకపోవడం, అతడి వద్ద డ్రైవర్ ఐడీ కార్డు కూడా లేకపోవడాన్ని సిద్ధేశ్వరి గమనించింది. సందేహం రావడంతో ఐడీ కార్డు చూపించాలని ఆమె గట్టిగా నిలదీసింది. దీంతో కంగారుపడిన ఆ వ్యక్తి, ఆమె ముందే ప్లే స్టోర్ నుంచి రాపిడో యాప్‌ను డౌన్‌లోడ్ చేయడం మొదలుపెట్టాడు. దీంతో అతడు నకిలీ డ్రైవర్ అని ఆమెకు స్పష్టంగా అర్థమైంది. వాహనం స్టార్ట్ కావడం లేదంటూ అతడు మాట దాటవేసే ప్రయత్నం చేశాడు. దీంతో అతడి ఫోన్‌ను పరిశీలించగా యాప్ అప్పుడే లాగిన్ అవుతూ ఓటీపీ పేజీలో ఉంది. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన ఆమె "మర్యాదగా ఇక్కడి నుంచి వెళ్లిపో" అని గట్టిగా హెచ్చరించింది.ఎలాంటి బుకింగ్, వెరిఫికేషన్ లేకుండా ఇంత ధైర్యంగా ఒక వ్యక్తి బైక్ ఎక్కమనడం తననుగ్భ్రాంతికి గురిచేసిందని సిద్ధేశ్వరి సోషల్ మీడియాలో ఆవేదన వ్యక్తం చేసింది. ఈ వీడియోను పంచుకోవడం ద్వారా ప్రయాణికులను అప్రమత్తం చేయడమే తన ఉద్దేశమని తెలిపింది.ఈ ఘటనపై స్పందించిన రాపిడో సంస్థ, సిద్ధేశ్వరి అప్రమత్తతను ప్రశంసించింది. యాప్‌లో రైడ్ బుక్ చేయకుండా నేరుగా వచ్చి డ్రైవర్లమని చెప్పే వారిని నమ్మవద్దని వినియోగదారులకు సూచించింది. రైడ్ ఎక్కే ముందు యాప్‌లో డ్రైవర్ ఐడీ, వాహనం నంబర్, ఓటీపీ వంటి వివరాలను కచ్చితంగా సరిచూసుకోవాలని స్పష్టం చేసింది.

## బిజినెస్

### త్వరలో చలామణిలోకి పాలిమర్ కరెన్సీ నోట్‌లు.. కేంద్రం గ్రీన్ సిగ్నల్!



దేశంలో త్వరలో పాలిమర్ కరెన్సీ నోట్లు చెలామణిలోకి రానున్నాయి. రూ.10, రూ.20 విలువ కలిగిన పాలిమర్ నోట్లను క్షేత్రస్థాయి ప్రయోగాల కోసం జారీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఒక్కో డినామినేషన్ లో వంద కోట్ల చొప్పున నోట్లను ప్రయోగాత్మకంగా జారీచేసే ప్రతిపాదనను ఆమోదించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేడు పార్లమెంటుకు వెల్లడించారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ సెంట్రల్ బోర్డు సిఫార్సు మేరకు 'ఆర్‌బీఐ చట్టం-1934' లోని సెక్షన్ 25 ప్రకారం ఈ ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపింది. ఈ క్షేత్రస్థాయి ప్రయోగాలు విజయవంతమైతే భవిష్యత్తులో ఈ రెండు విలువల్లోని పాలిమర్ నోట్లను క్రమబద్ధంగా జారీచేసే అవకాశం ఉంటుంది. అయితే ప్రస్తుతం చెలామణిలో ఉన్న కాగితపు నోట్ల స్థానంలో వీటిని తీసుకురావడం లేదని, వాటితో పాటే ఈ కొత్త నోట్లు కూడా అందుబాటులో ఉంటాయని ప్రభుత్వం స్పష్టంచేసింది. అయితే పాలిమర్ నోట్ల సేకరణ ప్రక్రియ ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని ఆర్‌బీఐ పేర్కొన్నది. అందువల్ల వీటిని ఎప్పుడు ప్రవేశపెడతారు..? దీనికి ఎంత ఖర్చవుతుంది..? అనే విషయాలపై ఇప్పుడే కచ్చితమైన వివరాలు చెప్పలేమని తెలిపింది. అంతర్జాతీయంగా చూస్తే, కాగితపు నోట్లతో పోలిస్తే పాలిమర్ నోట్లు ఎక్కువ కాలం మన్నుతాయి. ఈ ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

### ఆడి కొత్త ప్లాన్.. వచ్చే మూడేళ్లలో..




వచ్చే మూడేళ్లలో తమ మార్కెట్ వాటాను రెట్టింపు చేసుకోవాలని నిర్దేశించుకున్నట్లు వాహనాల దిగ్గజం ఆడి ఇండియా బ్రాండ్ డైరెక్టర్ బల్బీర్ సింగ్ ధిల్లాన్ తెలిపారు. ప్రస్తుతం సంస్థకు 8 శాతం మార్కెట్ వాటా ఉన్నట్లు పేర్కొన్నారు. మరోవైపు, రాబోయే పండుగల సీజన్‌లో సరికొత్త ఆడి క్యూ3తో మొదలుపెట్టి 2027 నాటికి మొత్తం మూడు కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టనున్నట్లు వివరించారు. 2027లో నెక్ట్స్ జనరేషన్ ఆడి ఏ5, ఫ్లాగ్‌షిప్ ఆడి క్యూ9ని అందుబాటులోకి తేనున్నట్లు ధిల్లాన్ పేర్కొన్నారు. ఇక ద్వితీయ, తృతీయ శ్రేణి మార్కెట్లపై ప్రధానంగా దృష్టి పెడుతూ వచ్చే ఏడాది ఆఖరు నాటికి రిటైల్ నెట్‌వర్క్‌ని 25 శాతం పైగా విస్తరించనున్నట్లు వివరించారు. షోరూమ్‌ల సంఖ్యను 40కి పెంచుకోనున్నట్లు వివరించారు. ప్రస్తుత డీలర్‌షిప్‌లను తమ ప్రోగ్రెసివ్ షోరూమ్ కాన్సెప్టునకు కూడా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు చెప్పారు.

# 6 రోజుల్లో 9800.. 2 నెలల గరిష్ఠానికి బంగారం ధర



**ఢిల్లీ:** దేశంలో బంగారం, వెండి ధరలు మరోసారి పెరిగాయి. 10 గ్రాముల పసిడి ధర తాజాగా రూ.1200 పెరగడంతో దేశ రాజధాని ఢిల్లీలో పసిడి ధర రెండు నెలల గరిష్ఠమైన రూ.1.57 లక్షల స్థాయికి చేరింది. వెండి సైతం కిలోకు రూ.2 వేలు పెరిగి రూ.2.42 లక్షలకు చేరింది. అంతర్జాతీయంగా చమురు మంటలు కొనసాగుతున్నా ట్రేడర్ల నుంచి బలమైన డిమాండ్ కారణంగా బంగారం ధరలు పెరుగుతున్నాయి. గడిచిన ఆరు రోజుల్లో 10 గ్రాముల పసిడి ధర మొత్తంగా రూ.9800 మేర పెరిగింది. 10 గ్రాముల పసిడి ధర జూన్ 12న రూ.1.56 లక్షలు ఉండగా.. ఇప్పుడు మళ్లీ అదే స్థాయికి చేరింది. ఆగస్టు 3న బంగారం ధర రూ.1.47 లక్షలుగా ఉంది. అటు వెండి సైతం కిలో రూ.2 వేలు పెరిగి రూ.2.42 లక్షలకు చేరింది. ఏప్రిల్ 30న చివరిసారిగా వెండి ఈ ధర పలికింది. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ ఔన్సు 4399 డాలర్లు, వెండి ఔన్సు 65 డాలర్లు చొప్పున ట్రేడవుతున్నాయి. దీన్ని అనుసరించి మంగళవారం సాయంత్రం 6 గంటల సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లోనూ పసిడి ధర రూ.1.57 లక్షలు, వెండి రూ.2.42 లక్షలు చొప్పున పలుకుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 4,435 డాలర్ల స్థాయికి చేరినప్పుడూ చమురు ధరల్లో పెరుగుదల కారణంగా ధరలు దిగి వచ్చాయి. ఇప్పుడు కూడా హర్మూజ్‌ను తెరిచే విషయంలో అనిశ్చితి కొనసాగుతున్న వేళ క్రూడాయిల్ ధరలు అధిక స్థాయిలో కొనసాగుతున్నాయి. అయినప్పటికీ.. బంగారం, వెండి ధరలు గరిష్ఠ స్థాయిలో కొనసాగుతున్నాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. అయితే, జులై నెలకు సంబంధించి అమెరికాలో కన్జ్యూమర్ ప్రైస్ ఆధారిత ద్రవ్యోల్బణ గణాంకాల గురువారం వెలువడనున్నాయి. దీని ఆధారంగా అక్కడి ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై ఒక అంచనాకు వస్తుంది. ఈ డేటా బంగారం, వెండి ధరలను ప్రభావితం చేయొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్.. సెన్సెక్స్ 388 పాయింట్లు పతనం

భారత స్టాక్ మార్కెట్ మంగళవారం నష్టాల్లో ముగిసింది. సోమవారం లాభాల్లో ముగిసినప్పటికీ.. మంగళవారం నష్టాల బాటలోనే సాగింది. మధ్యాహ్నం 3.30 గంటలకు ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 388 పాయింట్లు నష్టపోగా, నిఫ్టీ 112 పాయింట్లు నష్టపోయింది. ఉదయం ట్రేడింగ్ నష్టాల్లోనే ప్రారంభమైంది. సోమవారం నాటి ముగింపుతో పోలిస్తే ఉదయం సెన్సెక్స్ 320 పాయింట్లు తక్కువగా 78,204 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. నిఫ్టీ 94 పాయింట్ల నష్టంతో 24,490 వద్ద ప్రారంభమైంది. చివరకు బీఎస్ఈ సెన్సెక్స్ 388.19 పాయింట్ల (0.49 శాతం) నష్టంతో 78,154.25 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 112.10 పాయింట్లు (0.46 శాతం) నష్టంతో 24,471.70 వద్ద ముగిసింది. బ్రాడర్ మార్కెట్ మాత్రం మిశ్రమ ఫలితాల్ని సాధించింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 2.02 పాయింట్లు (0.01 శాతం) నష్టపోగా, బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 34.63 పాయింట్లు (0.38 శాతం) లాభాలు పొందింది. నిఫ్టీ ఎఫ్ఎంసీజీ 1.17 శాతం నష్టపోయింది. నిఫ్టీ రియాల్టీ 1 శాతం నష్టపోయింది. నిఫ్టీ ఫార్మా మాత్రం 1.02 శాతం లాభపడింది. బీఎస్ఈ సెన్సెక్స్ 30 ఇండెక్స్‌లో టైటాన్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్, ఇన్ఫోసిస్, ఎటర్నల్ లాభపడ్డాయి. ఎటర్నల్ అత్యధికంగా 2.01 శాతం లాభపడింది. మరోవైపు భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, ఇండిగో, అల్ట్రాటెక్ సిమెంట్, యాక్సిస్ బ్యాంక్ సంస్థలు నష్టాల్లో ముగిశాయి. ముఖ్యంగా అల్ట్రాటెక్ సిమెంట్ సంస్థ 2.75 శాతం నష్టపోయింది. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో క్రూడాయిల్ ధరలు పెరగడం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీంతో ట్రేడింగ్ నష్టాల్లో ముగిసింది. డాలర్‌తో రూపాయి మారక విలువ



మరింత బలపడింది. మంగళవారం 15 పైసలు తగ్గిన రూపాయి 95.43 వద్ద కొనసాగుతోంది. ఉదయం 95.38 వద్ద ఓపెన్ కాగా, మధ్యలో 95.37కు చేరింది. చివరకు 95.43 వద్ద ముగిసింది. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 0.13 శాతం తగ్గి, 87.61 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# సమర సన్నాహం..

## కొలంబోలో 6 రోజుల పాటు భారత్ ముమ్మర ప్రాక్టీస్





### క్లీన్‌స్వీప్ లక్ష్యంగా అస్త్రాలకు పదును

నమస్తే తెలంగాణ క్రీడా విభాగం : శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్ కోసం భారత్ మునుపెన్నడూ లేని విధంగా సన్నద్ధం అవుతోంది. ఈనెల 4న కొలంబోలో అడుగుపెట్టడం మొదలు అక్కడి నాన్‌డెస్క్రిప్ట్స్ క్రికెట్ క్లబ్ (ఎన్‌సీసీ) మైదానంలో వరుసగా ఆరు రోజుల పాటు ఎలాంటి విరామం లేకుండా చెమటలు చిందించింది. ఇందులో మూడు రోజుల పాటు సాగిన పూర్తి స్థాయి వామప్ మ్యాచ్‌తో పాటు, మిగిలిన రోజుల్లో రోజుకు ఐదు నుంచి ఆరు గంటల పాటు సాగిన కఠిన నెట్ సెషన్లు ఉన్నాయి. గిల్‌సేన ఇంత ముమ్మరంగా సాధన చేయడం వెనుక రెండు కారణాలున్నాయి. ఒకటి 18 ఏండ్ల నుంచి లంకపై ఒక్క టెస్టు సిరీస్ కోల్పోని రికార్డును కొనసాగించడం..రెండోది ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ రేసులో నిలవాలంటే ఈ సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయాల్సిన అవసరం ఉండటం. దాంతో ఈనెల 15న మొదలయ్యే సిరీస్ కోసం టీమ్ మేనేజ్‌మెంట్ ఏ చిన్న పొరపాటుకు కూడా తావివ్వకుండా పక్కా ప్రణాళికతో ఆటగాళ్లను సిద్ధం చేస్తోంది.

### ఓవైపు వామప్.. ఇంకోవైపు నెట్ సెషన్

ప్రస్తుత జట్టులో కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా, కుల్‌దీప్ యాదవ్‌కు మాత్రమే లంకలో టెస్టు మ్యాచ్‌లు ఆడిన అనుభవం ఉంది. మిగిలిన ఆటగాళ్లందరికీ ఇక్కడి పరిస్థితులు కొత్త. అందుకే లంకలో అడుగుపెట్టిన 24 గంటల్లోనే మైదానంలోకి దిగిన జట్టు ఇక్కడి విపరీతమైన వేడి, తీవ్రమైన తేమతో కూడిన వాతావరణానికి ఆటగాళ్లు అలవాటుపడేలా హెడ్ కోచ్ గంభీర్ ప్రాక్టీస్ సెషన్స్‌ను ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు, తిరిగి 2 నుంచి సాయంత్రం 5.30 వరకు రెండు విడతలుగా విభజించాడు. లంక ఎలెవన్‌తో జరిగిన వామప్ మ్యాచ్ సమయంలోనూ ఫీల్డింగ్ చేస్తున్న ఆటగాళ్లను మారుస్తూ, ఒకవైపు మ్యాచ్ ఆడుతూనే మరోవైపు సమాంతరంగా నెట్స్ ప్రాక్టీస్ చేయించడం గమనార్హం. ఎన్‌సీసీ మైదానంలో జరిగిన శిక్షణ ఎంత తీవ్రంగా సాగిందంటే, ప్రాక్టీస్ సెషన్ అని చూడకుండా ఫాస్ట్ బౌలర్లు నెట్స్‌లో పూర్తి వేగంతో విరుచుకుపడ్డారు. పంజాబ్ పేసర్ గుర్నూర్ బ్రార్ విసిరిన ఓ బంతి కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కుడి చేతి వేలుకు బలంగా తాకి గాయపరిచింది. ముందు జాగ్రత్తగా వామప్ మ్యాచ్ రెండు రోజుల ఆటకు దూరంగా ఉన్న గిల్ ఆఖరి రోజున ఓపెనర్‌గా బరిలోకి దిగి మెరుపు ఇన్నింగ్స్ ఆడి తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకున్నాడు.

### పగుళ్ల పిచ్‌పై స్పిన్నర్లను ఎదుర్కొంటూ..

మూడు రోజుల వామప్ మ్యాచ్ ముగిసిన తర్వాత సోమవారం జట్టుకు విశ్రాంతి ఇస్తారని భావించినప్పటికీ, ప్రధాన పేసర్లను మినహాయించి మిగిలిన ఆటగాళ్లంతా ఎన్‌సీసీ మైదానంలో మళ్లీ మూడు గంటలకు పైగా చెమటోడ్చారు. టెస్టు మ్యాచ్‌లో నాలుగో రోజు నాటి పిచ్‌ను తలపించేలా పగుళ్లు ఉండి, స్పిన్, రివర్స్ స్వింగ్‌కు అనుకూలించేలా వికెట్‌ను తయారు చేయించుకొని మరీ దీనిపై జట్టులోని నలుగురు స్పిన్నర్లు రవీంద్ర జడేజా, కుల్‌దీప్ యాదవ్, మానవ్ సుతార్, సారాంశ్ జైన్ బౌలింగ్‌లో బ్యాటర్లు తమ డిఫెన్స్, ఫుట్‌వర్క్‌ను మెరుగుపరుచుకోవడంపై దృష్టి సారించారు. సీనియర్ బ్యాటర్ రాహుల్ స్పిన్నర్లను ఎదుర్కొనేందుకు ప్రత్యేకంగా స్వీప్, రివర్స్ స్వీప్ షాట్లపై సాధన చేశాడు. గతంలో ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనల్లో పరిస్థితులకు వేగంగా అలవాటు పడకపోవడం వల్ల జరిగిన నష్టాన్ని పునరావృతం కాకుండా చూడాలనే కసి జట్టులో స్పష్టంగా కనిపిస్తోంది. కొలంబోలో ఆరు రోజులు ఉన్న గిల్‌సేన తొలి టెస్టు కోసం మంగళవారం గాలెకు చేరుకుంది. బుధవారం ఒక్క రోజు విశ్రాంతి తీసుకొని గురువారం నుంచి మళ్లీ ప్రాక్టీస్ మొదలుపెట్టి గాలె టెస్టులో ఆడే తుది జట్టుపై ఓ అంచనాకు రానుంది.

### రివర్స్ స్వింగ్ కోసం గిల్ ప్రత్యేక సాధన

లంక పిచ్‌లపై ప్రధాన సవాలుగా మారే రివర్స్ స్వింగ్‌ను ఎదుర్కొనేందుకు గిల్ ప్రత్యేక ప్రణాళికను అమలు చేశాడు. టీమ్ మేనేజ్‌మెంట్ ప్రత్యేకంగా తెప్పించిన కూకబురా రెడ్ బాల్స్‌లో కొద్దిగా పాతబడ్డ (సెమీ ఓల్డ్) బంతులతో ప్రాక్టీస్ చేశాడు. త్రో-డౌన్ స్పెషలిస్టులతో పాటు పేసర్ ఆకిబ్ నబీ బౌలింగ్‌లో రివర్స్ స్వింగ్ అవుతున్న బంతులను దాదాపు 20 నిమిషాల పాటు ఎదుర్కొన్నాడు. శ్రీలంకలోని పొడి వాతావరణం, రఫ్ ఔట్‌ఫీల్డ్ వల్ల బంతి త్వరగా మెరుపు కోల్పోయి రివర్స్ స్వింగ్‌కు అనుకూలిస్తుంది. దీనికి కౌంటర్ ఇచ్చేందుకు గిల్ పాత బడ్డ బంతులతో ప్రాక్టీస్ చేశాడు.

## స్పోర్ట్స్

### టీమిండియాతో సిరీస్ ఖరారు.. భారత్‌లో వారి ఆతిథ్యం!



అఫ్గానిస్తాన్ క్రికెట్ బోర్డు (ఏసీబీ) టీమిండియాతో టీ20 సిరీస్‌ను ఖరారు చేసింది. ఇందులో భాగంగా భారత జట్టుతో మూడు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. అయితే, అఫ్గాన్ భారత్‌లోనే టీమిండియాకు ఆతిథ్యం ఇవ్వనుండటం విశేషం. కాగా అఫ్గానిస్తాన్‌లో మ్యాచ్‌లు నిర్వహించే పరిస్థితి లేదన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏసీబీ భారత్ లేదంటే యూఏఈలలో పలు సిరీస్‌లకు ఆతిథ్యమిస్తోంది. ఈ క్రమంలో తాజాగా టీమిండియాతో భారత్‌లో తలపడేందుకు సిద్ధమైంది.

#### షెడ్యూల్ ఖరారు


ఇందులో భాగంగా ఢిల్లీ వేదికగా టీమిండియా- అఫ్గానిస్తాన్ మధ్య సెప్టెంబరు 13, 15, 17 తేదీల్లో మూడు టీ20 మ్యాచ్‌ల నిర్వహణకు షెడ్యూల్ ఖరారైనట్లు తెలుస్తోంది. అరుణ్ జైట్లీ స్టేడియంలో ఈ మూడు మ్యాచ్‌లు నిర్వహిస్తారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. గతంలో ఐర్లాండ్, వెస్టిండీస్ జట్లకు అఫ్గానిస్తాన్ భారత్‌లో ఆతిథ్యం ఇచ్చిన సంగతి తెలిసిందే. 2017లో ఐర్లాండ్‌తో వైట్‌బాల్ సిరీస్ ఆడిన అఫ్గాన్ జట్టు.. 2017లో విండీస్‌తో ఆల్ ఫార్మాట్ సిరీస్ ఆడింది.

#### టెస్టు, వన్డేలలో ఓటమి

ఇక ఇటీవల అఫ్గానిస్తాన్ భారత పర్యటనకు వచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఆతిథ్య జట్టుతో జూన్‌లో ఒక టెస్టు, మూడు వన్డేలు ఆడింది. న్యూ చండీగఢ్‌లోని ముల్లన్‌పూర్ స్టేడియంలో జరిగిన టెస్టు మ్యాచ్‌లో భారత్.. అఫ్గాన్‌ను ఏకంగా ఇన్నింగ్స్ 300 పరుగుల తేడాతో మట్టికరిపించింది. ఇక మూడు వన్డేల సిరీస్‌లోనూ ఆతిథ్య భారత జట్టు.. అఫ్గాన్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. తాజాగా మరోసారి అఫ్గాన్ టీమిండియాతో తలపడేందుకు సిద్ధమైంది. ఈసారి భారత్‌లో ఆతిథ్య దేశంగా అఫ్గాన్.. శ్రేయస్ అయ్యర్ సేనతో టీ20 సిరీస్ ఆడుతుంది. ఇదిలా ఉంటే.. టీ20 ప్రపంచకప్-2026లో భారత్‌ను చాంపియన్‌గా నిలిపిన సూర్యకుమార్ యాదవ్‌ను కెప్టెన్సీ బాధ్యతల నుంచి తొలగించిన బీసీసీఐ.. శ్రేయస్ అయ్యర్‌కు పగ్గాలు అప్పగించింది. అయితే, యూకే టూర్‌లో భాగంగా అతడికి ఆదిలోనే చేదు అనుభవం ఎదురైంది. పసికూన ఐర్లాండ్ చేతిలో టీ20 సిరీస్‌లో భారత్ 2-0తో వైట్‌వాష్ అయింది. ఆ తర్వాత ఇంగ్లండ్ చేతిలోనూ 4-0తో క్లీన్‌స్వీప్‌నకు గురై ఘోర పరాభవం ఎదుర్కొంది. అనంతరం జింబాబ్వే పర్యటనకు వెళ్లి.. ఆతిథ్య జట్టును 3-0తో వైట్‌వాష్ చేసి తిరిగి విజయాల బాట పట్టింది.

#### శ్రీలంక పర్యటనలో

ఇక టీమిండియా ప్రస్తుతం శ్రీలంక పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2025-27లో భాగంగా ఆతిథ్య జట్టుతో గిల్ సేన రెండు మ్యాచ్‌లు ఆడుతుంది. ఇరుజట్ల మధ్య ఆగష్టు 15న తొలి టెస్టు.. ఆగష్టు 23న రెండో టెస్టు మొదలుకానున్నాయి. ఇందుకు గాలె, కొలంబో వేదికలు.




## అల్లరి నరేష్ 'రంభ ఊర్వశి మేనక' టీజర్ విడుదల..

**నవ్వులు పంచేందుకు వస్తోన్న టాలీవుడ్ కామెడీ కింగ్!**

టాలీవుడ్ కామెడీ కింగ్ అల్లరి నరేష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'రంభ ఊర్వశి మేనక' చంద్రమోహన్ చింతడ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలున్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ టీజర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో అల్లరి నరేష్ సరసన నలుగురు కథానాయికలు రాశిసింగ్, విష్ణు ప్రియా, సురభి, ప్రిషా సింగ్ నటిస్తున్నారు. తన వంశ పారపర్యంగా వచ్చిన కోరికల బుక్‌తో భుమి మీదకి రంభ, ఊర్వశి, మేనకలను పిలిచిన అనంతరం జరిగిన పరిణామలు ఏంటి అనేది ఈ సినిమా స్టోరీ.వీశీజఅవం ప్రముఖ నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై వస్తున్న ఈ సినిమా పూర్తిగా వినోదాత్మక నేపథ్యంలో రూపొందుతోంది. విడుదలైన టీజర్ ఆద్యంతం నవ్వులు పూయిస్తూ, అల్లరి నరేష్ మార్క్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతుందని స్పష్టం చేస్తోంది. ఈ చిత్రం సెప్టెంబర్ 04న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

## భారీ రన్‌టైమ్‌తో రాబోతున్న యశ్ 'టాక్సీక్'.. సినిమా నిడివి ఎంతంటే?



సౌత్ ఇండియన్ రాకింగ్ స్టార్ యశ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్ ఇండియా మూవీ 'టాక్సీక్'  గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కేజీఎఫ్ సిరీస్ తర్వాత యశ్ నుండి వస్తున్న చిత్రం కావడంతో ప్రేక్షకుల్లో మరియు ట్రేడ్ వర్గాల్లో విపరీతమైన క్రేజ్ ఉంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ నగర్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రానికి 3 గంటల 11 నిమిషాల భారీ రన్‌టైమ్ ఉండబోతున్నట్లు సమాచారం. సినిమా కథాంశం, యాక్షన్ సీక్వెన్స్‌లు మరియు ఎమోషనల్ డ్రామాకు తగినట్లుగా నిడివి కాస్త ఎక్కువగా ఉండొచ్చని, దాదాపు మూడు గంటల పాటు సినిమాను నడిపించేలా దర్శకురాలు ప్లాన్ చేస్తున్నారనే చర్చ జరుగుతోంది. అయితే దీనిపై చిత్ర యూనిట్ నుంచి ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక ఈ సినిమాను ఐమాక్స్ ఫార్మట్‌లలో కూడా విడుదల చేయబోతున్నారు. అయితే ఇందులో విశేషం ఏమిటంటే కన్నడ నుంచి రెండు సినిమాలను (కేజీఎఫ్ 2, టాక్సిక్) ఐమాక్స్ ఫార్మట్‌లో విడుదల చేసిన ఏకైక హీరోగా యష్ రికార్డులకెక్కాడు.



## ఐదేళ్ల తర్వాత మరో ఓటీటీకి మారుతి మూవీ.. స్ట్రీమింగ్ ఎక్కడంటే?

టాలీవుడ్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో వచ్చిన లవ్ అండ్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'మంచి రోజులు వచ్చాయి'. ఈ మూవీలో సంతోష్ శోభన్, మెహరీన్ జంటగా నటించారు. 2021లో థియేటర్లలో రిలీజైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఫర్వాలేదనిపించింది. ప్రస్తుతం ఈ మూవీ ఆహా ఓటీటీలో అందుబాటులో ఉంది. అయితే దాదాపు రిలీజైన ఐదేళ్ల తర్వాత ఈ మూవీ మరో ఓటీటీకి వచ్చేసింది. ఈ రోజు నుంచే అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. కాగా.. ఈ మూవీని ఎస్‌కేఎన్, వీ సెల్యూలాయిడ్ బ్యానర్లపై సంయుక్తంగా నిర్మించారు. ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ సం?గీతం అందించారు.  ఈ సినిమాలో వెన్నెల కిశోర్, సప్తగిరి, వైవా హర్ష, అశిష్ ఘోష్ ముఖ్యపాత్రల్లో  నటించారు.



## ప్రశాంత్ వర్మ 'జై హనుమాన్'లో 'డీసీ' బ్యూటీ?

టాలీవుడ్ నుంచి రానున్న మోస్ట్ అవేటెడ్ పాన్ ఇండియా చిత్రాల్లో ప్రశాంత్ వర్మ తెరకెక్కిస్తున్న 'జై హనుమాన్' ఒకటి. బ్లాక్‌బస్టర్ 'హను-మాన్' చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో కన్నడ స్టార్ రిషబ్ శెట్టి హనుమంతుడిగా నటిస్తుండగా, యంగ్ హీరో తేజ సజ్జ కూడా కీలక పాత్రలో కనిపించనున్నారు. భారీ గ్యాప్ తర్వాత ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటుంది. మైత్రి మూవీ మేకర్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ పౌరాణిక సూపర్‌హీరో చిత్రానికి ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.  ఇదిలాఉంటే, ఈ సినిమాకి సంబంధించి ఫిల్మ్ నగర్ సర్కిల్స్‌లో ఓ క్రేజీ బజ్ వైరల్ అవుతోంది. ఇటీవలి కాలంలో వరుస విజయాలతో దూసుకుపోతున్న ట్రెండింగ్ బ్యూటీ వామికా గబ్బి 'జై హనుమాన్' చిత్రంలో కీలక పాత్రలో నటించనున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే కోలీవుడ్ హిట్ చిత్రం 'డిసి' లో తన అద్భుతమైన నటనతో మంచి మార్కులు కొట్టేసిన వామికా.. ఇప్పుడు ఈ భారీ ప్రాజెక్ట్‌లో భాగం కానుందనే వార్త అభిమానులను ఎంతగానో ఉత్సాహపరుస్తోంది. విభిన్న నటనతో ప్రేక్షకులను అలరిస్తున్న వామికా గబ్బి ఈ చిత్రంలో ఒక పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించనుందని సమాచారం. అయితే దీనిపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## మెగా క్యాంప్‌లో వరుస విజయాల జోరు..

**ఇక ఆ హీరో హిట్ కోసం ఫ్యాన్స్ ఎదురుచూపులు!**

టాలీవుడ్‌లో మెగా క్యాంప్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మెగా కుటుంబం నుంచి వచ్చిన హీరోలు తమకంటూ ప్రత్యేకమైన మార్కెట్‌ను, భారీ అభిమానగణాన్ని సంపాదించుకున్నారు. అయితే ఇటీవల కాలంలో మెగా హీరోల సినిమాలు వరుసగా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతుండటంతో అభిమానుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. ఒకరి తర్వాత ఒకరు విజయాలు అందుకుంటూ మెగా క్యాంప్‌లో హిట్‌ల జోరు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'ఓజి', మెగాస్టార్ చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు', మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ 'పెద్ది' చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలను నమోదు చేశారు. ముఖ్యంగా ఈ సినిమాల విజయాలు ఆయా హీరోల అభిమానుల్లో భారీ సెలబ్రేషన్స్‌కు కారణమయ్యాయి. మెగా హీరోల సినిమాలు వరుసగా సక్సెస్ అవుతుండటంతో టాలీవుడ్‌లోనూ ఈ విజయాలపై ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది.ఈ జాబితాలో తాజాగా మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కూడా చేరిపోయారు. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కిన 'కొరియన్ కనకరాజు' సినిమాతో వరుణ్ తేజ్ మంచి విజయాన్ని అందుకున్నారు. చాలా కాలంగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న వరుణ్‌కు ఈ సినిమా సక్సెస్ ఎంతో కీలకంగా మారింది. విభిన్నమైన కథాంశం, కామెడీ, హారర్ అంశాలతో తెరకెక్కిన ఈ సినిమా ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ అందుకోవడంతో బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధిస్తోంది. దీంతో వరుణ్ తేజ్ అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. ముఖ్యంగా వరుస పరాజయాల తర్వాత వచ్చిన ఈ విజయం వరుణ్ కెరీర్‌కు కొత్త ఊపును ఇచ్చిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మెగా క్యాంప్‌లో వరుస విజయాల జోరు కొనసాగుతున్న నేపథ్యంలో ఇప్పుడు అభిమానుల దృష్టి సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్‌పై పడింది. ప్రస్తుతం సాయి ధరమ్ తేజ్ తన కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ 'సంబరాల ఏటి గట్టు' లో నటిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో, భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు ఉన్నాయి. విభిన్నమైన కథ, యాక్షన్, విజువల్స్‌తో ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించేలా దర్శకుడు ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో మెగా హీరోల విజయాల పరంపరను సాయి ధరమ్ తేజ్ కూడా కొనసాగిస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు. ఒకే కుటుంబానికి చెందిన హీరోలు వరుసగా విజయాలు అందుకోవడం అభిమానులకు పండగ వాతావరణాన్ని తీసుకొచ్చింది. పవన్ కళ్యాణ్, చిరంజీవి, రామ్ చరణ్, వరుణ్ తేజ్ విజయాల తర్వాత ఇప్పుడు సాయి ధరమ్ తేజ్ కూడా హిట్ కొడితే మెగా క్యాంప్‌కు మరింత బలమైన విజయ పరంపర ఏర్పడినట్లవుతుంది.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967